ISO 9001 COMPANY
Sterling
M :9100100959
:9573020870
SRI VENKATESHWARA
PUMPS & MOTORS
Authorised Dealers for
Sterling Addison
All Type Of Motors Repairing, Lifting & Fitting
SALES & SERVICES
Allwyn 'X' Road, Miyapur, Hyderabad - 500 049.

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

సంపుటి: 3 సంచిక: 258, పేజీలు - 09

బుధవారం, డిసెంబర్ 27, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

MAHESH KUMAR KOVURY
CELL.9695824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

## బీజేపీ, బీఆర్ఎస్ కలుస్తాయా.?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల హడావుడి ముగిసింది. కాంగ్రెస్ విజేతగా నిలిచింది. బీఆర్ఎస్, బీజేపీలు పరాజితులయ్యాయి. అయితే ఒక్క విజయంతో గెలిచిన వాళ్లు ఐదేళ్లు హాయిగా ఉండే రాజకీయాలు ఇప్పుడు జరగడం లేదు. ఆ రోజుల రాజకీయాలు ఇప్పుడు లేవు. కాంగ్రెస్‌కు అసుల లేవు. ఎందుకంటే బొటాబొటి మెజార్టీతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అందుకే ఇప్పుడు కాంగ్రెస్‌కు అసలైన విషమ పరీక్షలు ముందు ఉన్నాయి. అందులో మొదటిది లోక్ సభ ఎన్నికలు . అయితే కాంగ్రెస్‌కే కాదు బీఆర్ఎస్, బీజేపీకి కూడా ఈ లోక సభ ఎన్నికలు విషమ పరీక్షే. అసెంబ్లీ ఎన్నికల్లో జరిగినట్లుగా విడివిడిగా పోటీ చేస్తే కాంగ్రెస్ పార్టీకి అడ్వాంటేజ్ ఉంటుంది. కలిసి పోటీ చేస్తే మాత్రం.. సీన్ మారిపోతుంది.

**లోక్‌సభ ఎన్నికలను సీరియస్‌గా తీసుకుంటున్న బీజేపీ**

లోక్‌సభ ఎన్నికల ప్రక్రియ ఫిబ్రవరిలో ప్రారంభమయ్యే చాన్స్ ఉండటంతో ఆటోమేటిక్ గా దేశీయ సర్వే సంస్థలు తమ ఫలితాలను వారికోసారి ప్రకటించడం ప్రారంభించాయి. ఈ సర్వేల్లో నిజాయితీ ఎంత అనేది పక్కన పెడితే కొంత విశ్వసనీయత సంపాదించుకున్న సంస్థల్లో సీఓటర్ ఒకటి. తాజాగా ఈ సంస్థ ఓ సర్వేను ప్రకటించింది. తెలంగాణలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే బీజేపీకి మూడు లోపు, బీఆర్ఎస్‌కు నాలుగైదు సీట్లు వస్తాయని కాంగ్రెస్‌కు పది ప్లస్ వస్తాయని సీఓటర్ సంస్థ వెల్లడించింది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితానే తీసుకుని విశ్లేషణ చేస్తే ఇదే రిజల్ట్ వస్తుంది. ఇందులో పెద్ద విషయం ఏమీ లేదు కానీ ఇక్కడ అసలు ట్విస్ట్ ఉంది. అదేమిటంటే బీఆర్ఎస్, బీజేపీకి కలిసి పోటీ చేస్తే పధ్నాలుగు సీట్లు వచ్చేలా స్వీప్ చేస్తారని సీఓటర్ సంస్థ చీఫ్ స్పష్టం చేశారు. ఇప్పుడీ విషయం హాట్ టాపిక్ అవుతోంది. లోక్ సభ ఎన్నికల విషయంలో బీజేపీ చిన్న నిర్లక్ష్యానికి కూడా చాన్సివ్వడం లేదు. అన్ని రాష్ట్రాల్లోనూ గట్టి పట్టుతో ప్రయత్నిస్తోంది. తెలంగాణలో ఇప్పుడు కాంగ్రెస్ కు అడ్వాంటేజ్ ఉంది.

6లో ▶

## మనకూ పాలస్తీనా, గాజా పరిస్థితే
### - ఫరూక్ అబ్దుల్లా వివాదాస్పద వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** జమ్మూ కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి, నేషనల్ కాన్ఫరెన్స్ అధినేత, ఎంపీ ఫరూక్ అబ్దుల్లా వివాదాస్పద వ్యాఖ్యలకు తెరతీశారు. మన దాయాది దేశమైన పాకిస్థాన్‌తో చర్చలు జరపకపోవడంపై కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోదీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ఈ సందర్భంగా భారత్ ఎందుకు పాక్‌తో చర్చలు జరపడం లేదని ప్రధాని నరేంద్ర మోదీని ప్రశ్నించారు. భారత్, పాక్ మధ్య రగులుతున్న



వివాదంతో భవిష్యత్‌లో గాజా, పాలస్తినాకు ఎదురైన పరిస్థితే మనకూ వస్తుందని తీవ్ర హెచ్చరికలు చేశారు. ఈ సందర్భంగా గతంలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి చేసిన వ్యాఖ్యలను ఫరూక్ అబ్దుల్లా గుర్తు చేశారు. మిత్రులను మార్చుకోగలం కానీ పొరుగువారిని

6లో ▶

## దేశంలో కొవిడ్ పంజా
### - 4100 దాటిన యాక్టివ్ కేసులు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** దేశంలో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. కొన్ని రోజుల క్రితం వందలోపు నమోదైన రోజు వారీ కేసుల సంఖ్యలో భారీగా పెరుగుదల కనిపిస్తోంది. నిత్యం వందల సంఖ్యలో కొత్త కొవిడ్ కేసులు బయటపడుతున్నాయి. దీంతో దేశంలో యాక్టివ్ కేసుల సంఖ్య అమాంతం పెరిగిపోతోంది. గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 412 కరోనా కేసులు వెలుగు చూశాయి. ఇక ప్రస్తుతం తెలంగాణలో 55, ఆంధ్రప్రదేశ్‌లో 29 యాక్టివ్ కేసులు ఉన్నాయి. ఇక దేశంలో జేఎన్ 1 వేరియంట్ కేసులు భారీగా పెరుగుతుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. సోమవారం ఉదయం 8 గంటల నుంచి మంగళవారం ఉదయం 8 గంటల వరకూ 24 గంటల వ్యవధిలో దేశంలో కొత్తగా 116 కరోనా

6లో ▶

## ప్రధానితో ముగిసిన భేటీ
### - రాష్ట్ర ప్రయోజనాల కోసమే మోదీని కలిశామన్న భట్టి

**న్యూఢిల్లీ / హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో కాంగ్రెస్ సర్కారు ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారిగా సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. సుమారు గంట పాటు సాగిన వీరి సమావేశంలో.. తెలంగాణకు సంబంధించి పలు కీలక అంశాలు చర్చించినట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మీడియాకు వెల్లడించారు. ప్రజాస్వామ్య స్ఫూర్తితో ప్రభుత్వ పరంగా రాష్ట్ర ప్రయోజనాలు కాపాడటం కోసమే ప్రధాని మోదీని మర్యాదపూర్వకంగా కలిశామని భట్టి తెలిపారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణ



ప్రయోజనాలు కాపాడటం కోసం విభజన చట్టంలో తెలంగాణకు ఇచ్చిన అనేక హామీలను ప్రధాని దృష్టికి తీసుకెళ్లామన్నారు. నీళ్లు, నిధులు నియామకాల కోసం కొట్లాడి తెలంగాణ తెచ్చుకున్నామని.. కానీ విభజన చట్టంలోని హామీల అమలును గత బీఆర్ఎస్ సర్కార్ నిర్లక్ష్యం చేసిందన్నారు. అయితే ఆ విభజన హామీలను త్వరితగతిన పరిష్కరించాలని ప్రధానిని కోరినట్టు చెప్పుకొచ్చారు. బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ, కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ఐటీఐఆర్ ప్రాజెక్టులు మంజూరు చేయాలని కోరినట్టు భట్టి వివరించారు. తెలంగాణలో ఒక ప్రాజెక్టుకు

6లో ▶

## గ్రామీణ ఆణిముత్యాలను దేశానికి అందిస్తాం

- ఏపీలో ఆడుదాం ఆంధ్ర పోటీలు ప్రారంభం
- నల్లపాడులో ప్రారంభించిన సీఎం జగన్
- సరదాగా క్రికెట్ ఆడిన ఏపీ ముఖ్యమంత్రి
- 47 రోజులు వివిధ దశల్లో సాగనున్న బిగ్ ఈవెంట్

**గుంటూరు (ప్రశ్న న్యూస్)** ఏపీలో ఆడుదాం ఆంధ్ర పోటీలు ప్రారంభమయ్యాయి. మంగళవారం ఉదయం గుంటూరు జిల్లా నల్లపాడులోని లయోలా పబ్లిక్ స్కూల్‌లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ లాంఛనంగా ప్రారంభించారు. సీఎం జగన్ బ్యాడ్మింటిన్ ప్లేయర్ కిందాంబి శ్రీకాంత్ కలిసి క్రీడా జ్యోతిని వెలిగించారు. సీహెచ్ రమాదేవికి క్రీడల టార్చ్‌ను సీఎం జగన్‌కు అందజేశారు. 15,004 గ్రామ/వార్డు సచివాలయాల పరిధిలో ఎమ్మెల్యేలు, మంత్రులు, కలెక్టర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారుల సమక్షంలో ఆటల పోటీలు మొదలయ్యాయి. 47 రోజుల పాటూ ఈ పోటీలు జరగనున్నాయి. క్రీడలకు సంబంధించి కిట్లను సీఎం జగన్ ఆటగాళ్లకు అందజేశారు. అనంతరం క్రీడాకారులను



పరిచయం చేసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 5.09లక్షల స్పోర్ట్స్ కిట్ల పంపిణీ చేశారు. 1.22 కోట్ల మంది క్రీడాకారులు, వీక్షకులు రిజిస్ట్రేషన్లు చేసుకున్నట్లు తెలిపారు. ఆ తర్వాత సరదాగా ముఖ్యమంత్రి

6లో ▶

## ఆ తప్పులు చేయొద్దు
### - సోషల్ మీడియా కార్యకర్తలకు టీడీపీ సూచనలు

**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఎన్నికల వేళ సోషల్ మీడియా ప్రచారం విషయంలో టీడీపీ చాలా జాగ్రత్తలు తీసుకుంటోంది. పాజిటివ్ ప్రచారంకోసం ప్రయత్నించే క్రమంలో పార్టీని ఇబ్బంది పెట్టే పోస్టింగ్ లు వద్దంటూ సోషల్ మీడియా యాక్టివిస్ట్ లకు పలు సూచనలు చేసింది తెలుగు దేశం అధిష్టానం. అధికారిక ట్విట్టర్ అకౌంట్ లో ఆ సమాచారాన్ని ఉంచింది. చేయాల్సినవి, చేయకూడనివి అంటూ జాబితా విడుదల చేశారు.

**చేయాల్సినవి**

6లో ▶



## పడిపోతున్న ఉష్ణోగ్రతలు
### - పొగమంచుతో జనం పాట్లు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో చలి తీవ్ర రోజురోజుకు పెరుగుతోంది. ఒకట్రెండు జిల్లాల్లో సింగిల్ డిజిట్‌కే ఉష్ణోగ్రతలు పరిమితం అయ్యాయి. మిగతా జిల్లాల్లో సాధారణం కంటే తక్కువ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. మరికొన్ని రోజులు పరిస్థితి ఇలానే ఉంటుందని వాతావరణ శాఖాధికారులు సూచిస్తున్నారు. సోమవారం వివిధ ప్రాంతాల్లో నమోదు అయిన ఉష్ణోగ్రతల వివరాలు పరిశీలిస్తే... కనిష్ట ఉష్ణోగ్రత 8.3 డిగ్రీలు సిర్పూర్‌లో నమోదు అయింది. ఆ తర్వాత

6లో ▶

## ఫాక్స్‌కాన్‌కు మా నుంచి సంపూర్ణ మద్దతు
### - సంస్థ ప్రతినిధుల భేటీలో సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ప్రపంచంలోనే ప్రముఖ సంస్థ అయిన ఫాక్స్‌కాన్ సంస్థ తెలంగాణలో పెట్టబోతున్న పరిశ్రమలు, ప్రాజెక్టులకు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సంస్థ ప్రతినిధులు కలిశారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో వీరి భేటీ జరిగింది. తెలంగాణలో ఫాక్స్‌కాన్ ఏర్పాటు చేయబోయే భవిష్యత్తు ప్రాజెక్టులకు కావాల్సిన పూర్తి సహకారం తాము అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కొంగరకలాన్ నెలకొల్పబోతున్న ఉత్పాదక కేంద్రానికి కూడా మద్దతు అందిస్తామని చెప్పారు. తెలంగాణలో పారిశ్రామికాభివృద్ధి జరగడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. ప్రజల



ఆకాంక్షలను కాపాడే బాధ్యత కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందని.. అన్ని వర్గాలకు స్నేహపూర్వకంగా ఉండే విధానాన్ని తాము అనుసరిస్తున్నామని అన్నారు. తెలంగాణలో ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ అభివృద్ధిని ప్రభుత్వం ఇంకా వేగవంతం చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పరిశ్రమల ఏర్పాటు, వాటి విస్తరణకు కావాల్సిన అనుమతులను సులభంగా అందించడంతోపాటు, మౌలిక సదుపాయాలను కూడా ప్రభుత్వం కల్పిస్తుందని రేవంత్ రెడ్డి

6లో ▶

## ఏపీలో షర్మిలకు రెడ్ కార్పెట్
### - ఏపీ ఎన్నికల బాధ్యతలు అప్పగించే అవకాశం

**న్యూఢిల్లీ / అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీ రాజకీయాల్లో కలకలం రేపుతోన్న తాజా అంశం వైఎస్ షర్మిల ఎంట్రీ. త్వరలో ఆమె కాంగ్రెస్ కండువా కప్పుకోబోతోన్నారని, ఏపీ రాజకీయాలపై పూర్తిస్థాయిలో దృష్టి సారిస్తారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఏపీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధినేత్రిగా కూడా షర్మిల్ అపాయింట్ అయ్యే అవకాశాలు ఉన్నాయంటూ వార్తలు వస్తోన్నాయి. ఏపీలో ఉనికి కోల్పోయిన కాంగ్రెస్ పార్టీకి మళ్లీ వైఎస్ కుటుంబం వల్లే పూర్వవైభవం దక్కుతుందని కాంగ్రెస్ భావిస్తోంది. ఇందులో భాగంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి తనయ వైఎస్ షర్మిలకు ఏపీ పార్టీ పగ్గాలను అప్పగించవచ్చునేది ఆ వార్తల సారాంశం. అదే జరిగితే- ఏపీలో అన్నాచెల్లెళ్ల మధ్య రాజకీయ వైరం ఏర్పడటం ఖాయం. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఒకవైపు స్వయానా ఆయన చెల్లెలు ఏపీసీసీ చీఫ్‌గా మరోవైపు పోరాటానికి దిగే వాతావరణం ఏర్పడుతుంది. ప్రధాన పోటీ ఈ రెండు పార్టీల మధ్యే ఉంటుందనడంలో సందేహాలు అక్కర్లేదు.

ఏపీలో పార్టీని బలోపేతం చేయాలనే పట్టుదలతో ఉంది ఏఐసీసీ. కర్ణాటక, తెలంగాణల్లో ఘన విజయం సాధించిన నేపథ్యంలో అదే ఊపును ఏపీ రాజకీయాల్లోనూ తీసుకుని రావాలని భావిస్తోంది. ఇందులో భాగంగా బుధవారం ఢిల్లీలో ఏపీసీసీ నేతలతో ఢిల్లీలో సమావేశం కానుంది. ఢిల్లీ రావాలంటూ ఆదేశించింది. మరో మూడు నెలల్లో సార్వత్రిక ఎన్నికలు జరుగబోతోన్న నేపథ్యంలో

6లో ▶



## లోక్‌సభ ఎన్నికలకు 90 రోజుల ప్లాన్
### - తెలంగాణ బీజేపీకి అమిత్ షా రోడ్ మ్యాప్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో బీజేపీకి డబల్ డిజిట్ ఎంపీ సీట్లు వస్తాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి నమ్మకం వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఈనెల 28న బీజేపీ రాష్ట్ర స్థాయి సమావేశం ఉంటుందని తెలిపారు. నాంపల్లిలో బీజేపీ కార్యాలయంలో కిషన్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు.

**లోక్ సభ ఎన్నికల కోసం 90 రోజుల ప్లాన్**

అసెంబ్లీ ఎన్నికల్లో మేము ఆశించిన పలితాలు రాకపోయినా ఓట్ల శాతం పెరిగిందన్నారు. సీట్లు పెరిగాయన్నారు. 28వ తేదీ సమావేశానికి అమిత్ షా వస్తున్నారని ప్రకటించారు. మండల అధ్యక్షులు ఆపై స్థాయి నేతలు ఈమీటింగ్ కు హాజరు అవుతారన్నారు. 90 రోజుల ఆక్షన్ ప్లాన్ ఉందని అన్నారు. తెలంగాణలోని అన్నివర్గాల్లో బీజేపీకి, మోడీకి సానుకూల చర్చ జరుగుతుందన్నారు. ఎన్నికల కోసం మోడీకి ఓటు వేయడం కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని తెలిపారు. అద్భుత మెజారిటీతో ఎవరు ఊహించని విధంగా మోడీ హ్యాట్రిక్ సాధించబోతున్నారని అన్నారు.

**తెలంగాణలో డబుల్ డిజిట్ సీట్లు ఖాయం**

తెలంగాణలో బీజేపీకి డబల్ డిజిట్ ఎంపీ సీట్లు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. 2019తో పోలిస్తే తేడా ఉంది తెలంగాణలోని ప్రతి ఇంట్లో మోడీ చర్చ జరుగుతుందని అన్నారు. శాసన సభ ఎన్నికలకు సంబంధించిన సమీక్షలు జరుగుతున్నాయని తెలిపారు. పార్లమెంట్

6లో ▶



## శిల్పారామం లో అలరించిన భరతనాట్య ప్రదర్శన



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) మాదాపూర్ లోని శిల్పారామం లో నిర్వహిస్తున్న అల్ ఇండియా క్రాఫ్ట్ మేళ ఎంతో సందడిగా సందడిగా సాగుతుంది. మహిళలకి సంబంధించిన చేనేత అహస్తకాల ఉత్పత్తులను మహిళలు అధిక సంఖ్యలో విచ్చేసి కొనుగులు చేస్తున్నారు. ఆర్టిఫిషల్ జ్యువలరీ, చేనేత చీరలు, డెకొరేటివ్ ఐటమ్స్, జ్యూట్ బ్యాగ్స్, ముత్యాల గొలుసులు, డ్రెస్స్ ఎన్నో మరెన్నో కొనుగోలు చేస్తున్నారు. ఈరోజు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా రష్మీ సచిదానందా శిష్య బృందం భరతనాట్య ప్రదర్శనలో కళాకారులూ ఆనయ, ఆకాంక్ష, అంజలి, నక్షత్ర, రాధా, సాయి నేహా, సంభవి లు మల్లరి నాట రాగం, గురులేఖ, కృష్ణ అలరిపు, కనడ జతిస్వరం, మార్గళి తింగళ్, శివ పదం మొదలైన అంశాలను చక్కని తలలయ అభినయాలతో ప్రదర్శించి ప్రేక్షకులను మెప్పించారు.

## సవాలు విసురుతున్న దొంగలు. నిద్ర మత్తులో పోలీసులు



జగిత్యాల(ప్రశ్న న్యూస్) జగిత్యాల పట్టణంలో దొంగలు విరుచుకుపడుతున్నారు. పోలీసులకు సవాలు విసురుతున్నట్లుగానే దొంగలు రోజుకు ఏదో ఒక చోట దోపిడికి పాల్పడుతున్నారు. నిన్నటి ఘటన మరువకముందే ఓ సెల్ పాయింట్ లో దొంగతనం పాల్పడిన ఘటన మంగళవారం వెలుగు చూసింది.అయితే పోలీసులు చూసి చూడనట్లుగా వ్యవహరించడంతోనే అడ్డు అదుపు లేకుండా దొంగలు స్వైర విహారం చేస్తున్నట్లు పట్టణ ప్రజల నుండి ఆరోపణలు వెళువెత్తుతున్నాయి. వ్యాపార, వాణిజ్య కేంద్రాలనే కాక ఇళ్లలో కూడా దోపిడీకి పాల్పడుతుండడం వల్ల ప్రజల్లో అభద్రతాభావం నెలకొంటుంది. జగిత్యాల పట్టణంలోని అంగడి బజార్ లో గల ఓ సెల్ పాయింట్ లో తెల్లవారుజామున చోరీకి పాల్పడిన ఘటన అటు వ్యాపారాలను కూడా తీవ్ర ఆందోళన గురిచేస్తుంది. ఉపాధి కోసం వ్యాపారాలను తెరుచుకున్న అనేకమంది నిరుద్యోగులకు సంబంధించిన చిన్న చిన్న వ్యాపార కేంద్రాల్లోనే దొంగలు దోపిడికి పాల్పడడం ఆందోళన కలిగిస్తుంది. సెల్ పాయింట్ తాళాలు పగలగొట్టిన దొంగలు షాపులోని దాదాపు పదివేల విలువగల వస్తువులు దొంగలు ఎత్తుకెళ్లారు. గతంలోనూ కూడా అంగడి బజార్ లో భారీ దోపిడీ జరిగింది. ఆ దోపిడీలో కూడా పోలీసులు నేరస్తులను పట్టుకోలేరని విమర్శలు ఎదుర్కొంటున్నారు. నిరంతరం గస్తీ ఉండే జగిత్యాల జిల్లా కేంద్రంలోని దొంగలు స్వైర విహారం చేయడం అందర్నీ విస్మయపరస్తుండగా పోలీసులు ఏం చేస్తున్నారనే ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. పక్కా ప్రణాళికతో దోపిడికి పాల్పడుతున్న దొంగలు పోలీసులను కూడా ఏమరపాటుకు గురిచేసి దోపిడీకి పాల్పడుతున్నారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నేరాల విషయంలో నిరంతరం గస్తీ ఉంటుందని తరచూ జరిగే సమావేశాల్లో పోలీసు ఉన్నత అధికారులు పేర్కొంటుంటారు. 100 తో పాటు బ్లూ కోట్, బిట్ పోలీసులు 24 గంటలు గస్తీ ఉంటుందని చెప్పుకుంటారు. దోపిడికి దొంగలకు సంబంధించిన సీసీఎస్ పోలీసులు కూడా విధులు నిర్వహిస్తున్నప్పటికీ జగిత్యాల పట్టణంలోనే యదేచ్ఛగా దోపిడీలకు పాల్పడడం అటు పోలీసు యంత్రాంగాన్ని కూడా విస్మయపరుస్తోంది. ఏది ఏమైనా నేరాల నియంత్రణకు పోలీసులు వెంటనే చర్యలు చేపట్టాలని పట్టణానికి చెందిన ప్రజలు, వ్యాపారులు కోరుతున్నారు.

## కుక్కల దాడిలో ముగ్గురికి గాయాలు



జగిత్యాల(ప్రశ్న న్యూస్) జగిత్యాల పట్టణంలోని 40 వ వార్డు పురాణిపేటలో ముగ్గురి పై కుక్కల దాడి చేయగా, తీవ్ర గాయాలపాలైన ఘటన లేటుగా వెలుగులోకి వచ్చింది. వార్డులో కుక్కల బెడద ఉందని వార్డు కౌన్సిలర్, మున్సిపల్ అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. తమ పిల్లను ఒంటరిగా బయటకు పంపాలంటే ఎక్కడ కుక్కలు దాడి చేస్తాయోనని ఆందోళన చెందుతున్నామని కాలనీవాసులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా జగిత్యాల మున్సిపల్ అధికారులు వార్డులలో కుక్కల బెడద లేకుండా కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## మురుమూరులో కా పే డు సంస్థ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ




వాజేడు (ప్రశ్న న్యూస్) ములుగు జిల్లా వాజేడు మండల మురుమూరు గ్రామపంచాయతీలో గల మురుమూరు గ్రామంలో 20 మందికి కాపెడు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో డైరెక్టర్.లు దు రాజు ఆదేశాల మేరకు నిరుపేద కుటుంబాలకు 20 మందికి దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాజేడు మండల కో ఆర్డినేటర్ జీ.రమేష్. మురుమూరు క్లస్టర్ యానిమేటర్. సిహెచ్. రమాదేవి.కృష్ణాపురం క్లస్టర్ పి స్వరూప.ప్రసాదు. ఏడుచర్లపల్లి క్లస్టర్. సిహెచ్. భాస్కర్. గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

## కంటోన్మెంట్‌లో కాంగ్రెస్ ను పటిష్టం చేస్తాం వెన్నెల



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) ఎమ్మెల్యే ఎన్నికల్లో ఓటమిని చవిచూసిన గద్దర్ వెన్నెల మొక్కవోని ధైర్యంతో రాజకీయాల్లో ముందడుగులు వేస్తూ ముందుకు సాగుతోంది. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడం, రాబోయే ఎంపీ ఎన్నికల్లో పార్టీని గెలిపించుకునే బాధ్యత కాంగ్రెస్ పార్టీగా మనందరిపై ఉందని కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న ఆరో వార్డులో కాంట బస్తిలో ఉన్న మార్నింగ్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో దిశా నిర్దేశం చేశారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ని పటిష్టపరిచేందుకు కార్యాచరణ సిద్ధం చేశారు. పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరిని కలుపుకొని ముందుకు సాగుతూ, రేపు జరగబోయే పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కార్యాచరణ సిద్ధం చేసినట్లు తెలుస్తోంది అందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మల్కాజిగిరి పార్లమెంటు ఇంచార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నేతృత్వంలో ఏడు నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులతో సమావేశం నిర్వహించి ఎన్నికల కోసం సిద్ధం కావాలని, గెలిచేందుకు ప్రణాళికలను సిద్ధం చేశారు.ఎమ్మెల్యే ఎన్నికల్లో ఓటమి చవిచూసిన తానుఎంపీ ఎన్నికల్లో అభ్యర్థిని గెలిపించాల్సిన బాధ్యతను గుర్తు చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తమకు కలిసొస్తుందని, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సూచనలు సలహాలతో ఎంపీ ఎన్నికల్లో విజయం సాధించి కాంగ్రెస్ జెండాను ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. మరోవైపు మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సేవలను కూడా ఉపయోగించుకుంటామని వివరించారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలో పై పూర్తి పట్టు సాధించి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజాపాలనను వారికి అందిస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కంటోన్మెంటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త సంజీవ్ రెడ్డి, మర్రి అమరేందర్ రెడ్డి, ఆయుబ్ ఖాన్, బొల్లి కిషన్, వెంకట్ ,సధా , బల్వంత్ రెడ్డి, వినోద్, మురళి, నాగేష్, రాజేష్ యాదవ్, అశ్రఫ్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తప్పు చేసినవారిని వదిలేది లేదు అందరూ శిక్ష అర్హులే

**- ఎమ్మెల్యే రేకులపల్లి భూపతిరెడ్డి**



ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల్ ప్రాజెక్ట్ రామడుగు గ్రామంలో సాగునీటి ప్రాజెక్టు నుండి నీటి విడుదల చేసిన భూపతిరెడ్డి మాట్లాడుతూ పదేళ్లు పాలించిన కెసిఆర్ ప్రభుత్వం బంగారు తెలంగాణ చేస్తామని బంగారు కాపురం బంగారు కుటుంబాలు చేసుకున్న కేసీఆర్ను వదిలేది లేదని తప్పు చేసిన ఏ ఒక్కరు కూడా తప్పించుకోవడానికి వీలు లేదు తప్పు చేసిన అందరూ శిక్ష అర్హులే అని ఆయన అన్నారు. కుడి ఎడమ కాలువలకు గేట్లు ఎత్తి నీటిని విడుదల చేశారు.నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల్ రామడుగు ప్రాజెక్టు కింద సాగవుతున్న వరి పొలాలకు నీటిని విడుదల చేసిన నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే భూపతి రెడ్డి కాంగ్రెస్ ధర్పల్లి మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజ్, చెలిమేల నరసయ్య ,పుప్పాల సుభాష్, మనోహర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ పుష్ప సుబెందర్ ,పి మహేందర్, దుమాల రవి, నర్సారెడ్డి, మైపాల్ రెడ్డి, రాజేశ్వర్, రంజిత్, గ్రామ శాఖ అధ్యక్షుడు మధు, ఉపాధ్యక్షుడు రవితేజ, మైపాల్, గ్రామ కమిటీ చైర్మన్ రాజారెడ్డి,కట్ట రాజన్న, శ్రీనివాస్, మురళి, భూమయ్య, నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తృటిలో తప్పిన ప్రమాదం



ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల్ ప్రాజెక్టు రామడుగు గ్రామంలో అగ్ని ప్రమాదం తృటిలో తప్పిన పెను ప్రమాదం పశువులకు కొరకు వరిగడ్డి దాచుకున్న కొట్టంలో అగ్ని ప్రమాదం జరిగింది అది తెలుసుకున్న అక్కడ గల్లీ వాసులు ఫైర్ ఇంజన్ కు, పోలీసులకు సమాచారం అందించారు. వారికి చెందిన పశుగ్రాసం మొత్తం అగ్నికి ఆహుతి అయ్యింది. అందులో దాచుకున్న ఆ కొట్టానికి వేసే కట్టెలు కూడా కాలిపోయి సుమారు రెండు లక్షల రూపాయల వరకు ఆస్తి నష్టం జరిగిందని సమాచారం సమయానికి అగ్ని ప్రమాదం భారీగా జరుగుతుందని తమకు తోచిన విధంగా నీళ్లను తెస్తూ చల్లి అగ్ని ఎక్కువ కాకుండా చూసుకున్నారు. ఎమ్మెల్యే కార్యక్రమం చూసుకున్న పోలీసులు ఆయనను డిచ్పల్లి పరిధి వరకు దాటించి ధర్పల్లి వైపు వస్తుండగా రామడుగు దాటిన తర్వాత అగ్ని ప్రమాదం సమాచారం అందుకున్న ధర్పల్లి ఎస్సై వంశీకృష్ణ రెడ్డి వెనుతిరిగి రామడుగు అగ్ని ప్రమాదం జరిగిన చోటికి వెళ్లి తన సిబ్బందితో కలిసి అగ్ని ప్రమాదాన్ని చల్లరిపేతందుకు సహాయపడి మానవత్వం చాటుకున్నారు

## ఘనంగా సిపిఐ 99వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) భారత కమ్యునిస్టు పార్టీ(సీపీఐ) 99వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం 127 డివిజన్ గుబురుగుట్ట శాఖ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల పార్టీ సహాయ కార్యదర్శి కత్తుల దుర్గయ్య ముఖ్య అతిథిగా హాజరై సీపీఐ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రమజీవులు ఎల్లవేళలా తోడై నిలిచే ఏకైక పార్టీ భారత కమ్యునిస్టు పార్టీ అని, ప్రజలందరి హక్కులకై నిరంతరం పోరాడే పార్టీ అని కొనియాడారు. సీపీఐ పార్టీ 99సంవత్సరాల నుండి నిర్విరామంగా సమసమాజం నిర్మాణంకై, కుల మత బేధాలు లేని భావి భారత నిర్మాణం కోసం పని చేస్తున్న ఏకైక పార్టీ అని, ప్రజలందరూ ఎర్రజెండా చేబూని కదంతొక్కాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి సంతోష్, యాదగిరి, భాస్కర్, మల్లయ్య, జాఫర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 3న సావిత్రి భాయి పూలే జయంత్యుత్సవం : మణిమంజరి సాగర్

**రవీంద్ర భారతిలో ఉదయం 10 గంటలకు ప్రారంభం**

**రాష్ట్ర వ్యాప్తంగా మహిళామణులు విచ్చేయాలని పిలుపు**

**3న మహిళా సంఘ సేవకులకు ఘన సన్మానం**



హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్ ) దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, ప్రముఖ సంఘ సేవకురాలు సావిత్రి బాయి పూలే 193వ జయంత్యుత్సవాలు ఈ నెల 3న రవీంద్ర భారతిలో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ మేరకు ఉత్సవ కమిటీ చైర్ పర్సన్ మణిమంజరి సాగర్ మంగళవారం వెల్లడించారు.తెలంగాణ బీసీ మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి ప్రభుత్వ పెద్దలు, మంత్రులు, ఎంపీలు, ఐఏఎస్ అధికారులు, మహిళా ఎమ్మెల్యేలు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు ఉత్సవాల నిర్వాహక కమిటీ చైర్‌పర్సన్ మణిమంజరి సాగర్ తెలిపారు. ఈ క్రమంలోనే బీసీ మహిళామణులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ కార్యవర్గం పద్మజ దేవి, సమత, తారాకేశ్వరి , సుజాత , సంధ్య రాణి, రేణుక , పద్మశ్రీ , దేవిక , లావణ్య మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ చలాన్లపై రాయితీ జీవో విడుదల




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) డిస్కౌంట్ పై ట్రాఫిక్ చలాన్ల చెల్లింపులకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం జీవో విడుదల చేసింది. ఈ జీవోలో పేర్కొన్న వివరాల ప్రకారం టూవీలర్స్ పై 80 శాతం, త్రీ వీలర్స్ పై 90 శాతం, కార్లపై ఉన్న చలాన్ల విషయంలో 50 శాతం రాయితీ ప్రకటించారు. ఈ మేరకు రవాణా శాఖ కార్యదర్శి జీవో జారీ చేశారు. ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడడం వల్ల పోలీసులు వేసిన చలాన్లు పేరుకుపోయిన వారికి పోలీసులు ఓ సదావకాశాన్ని ఇచ్చిన సంగతి తెలిసిందే. చలాన్ల చెల్లింపు చేస్తే భారీ డిస్కౌంట్ ఉంటుందని పోలీసులు ప్రకటించారు. దీంతో తమ వాహనాలపై పెండింగ్ లో ఉన్న చలాన్లను కట్టేందుకు జనం ఎగబడడంతో ట్రాఫిక్ చలాన్ల సైట్ కాస్త నిలిచిపోయింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 26 నుంచి జనవరి 10వ తేదీ వరకు పెండింగ్ చలాన్లను రాయితీతో చెల్లించొచ్చని అవకాశం కల్పించింది. కానీ, వాహనదారులు తొలిరోజే చలాన్లు కట్టడానికి ఎగబడడంతో సైట్ పై ట్రాఫిక్ ఒత్తిడి పెరిగిపోయి క్రాష్ అయింది. దీంతో వాహనదారులు అయోమయానికి గురవుతున్నారు. డిస్కౌంట్ల ద్వారా పెండింగ్ చలాన్ల బకాయిలు క్లియర్ అవుతాయని ప్రభుత్వం భావిస్తోంది. తద్వారా భారీ ఆదాయం సమకూరుతుందని అధికారులు అంచనా వేశారు. అదీకాక వాహనదారులకు జరిమానాల భారం కూడా తగ్గుతుంది. ఈ క్రమంలోనే నేడు ఉదయం నుంచే ట్రాఫిక్ చలాన్లు కట్టేందుకు వాహనదారులు ఈచలాన్ వెబ్ సైట్ ఓపెన్ చేసి తమ చలాన్లు క్లియర్ చేసుకొనేందుకు ప్రయత్నించారు. దీంతో ఈ చలాన్ వెబ్‌సైట్ లో వెహికల్ నెంబర్ ఎంటర్ చేసిన తర్వాత డీటెయిల్స్ చూపించడం లేదు. దీంతో వినియోగదారులు పదే పదే రీఫ్రెష్ చేస్తూ అయోమయానికి గురవుతున్నారు. వెంటనే సమస్యను పరిష్కరించాలని ట్రాఫిక్ పోలీసులకు వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# నిజాంపేట్‌లో రూ. 500 కోట్ల ప్రభుత్వ భూమి కబ్జా

**- అక్రమ అనుమతులతో చైతన్య, ఎలివేషన్ కంపెనీల భారీ నిర్మాణాలు - మేమేం తక్కువ కాదంటూ చీరలతో హద్దులు పెట్టి పలువురు భూకబ్జాకు యత్నం - ఇటీవల రెవెన్యూ అధికారులు కూల్చివేసినా తీరుమారని వైనం - ప్రభుత్వ భూమిని కాపాడాలంటూ బీజేపీ నాయకుల డిమాండ్**



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ కార్పొరేషన్‌లో సర్వే నెంబర్ 191 నందు 12 ఎకరాల సుమారు రూ. 500 కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమిని బీఆర్ఎస్ నాయకులు కబ్జా చేస్తున్నారని నిజాంపేట్ బీజేపీ నాయకులు ఆరోపించారు. మంగళవారం మధురానగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎన్.ఎం.సీ అధ్యక్షులు ఆకుల సతీష్ మాట్లాడుతూ కొందరు బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు.. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, మేయర్ భర్తల సహకారంతో వారి అనుచరులు ఎక్కడికక్కడ కబ్జాలు చేస్తూ బేస్మెంట్లు నిర్మిస్తూ, ప్రభుత్వ భూమిలో చీరెలతో హద్దులు ఏర్పాటు చేసుకుని ఎవరికి వారు అందినకాడికి కబ్జాలు పెడుతున్నారని, అదేవిధంగా రెండు భారీ నిర్మాణ సంస్థలు (అర ఎకరంలో) తప్పుడు పత్రాలతో అనుమతులు పొంది, స్థానిక మున్సిపల్, రెవెన్యూ అధికారుల సహాయ సహకారాలతో నిర్మాణాలు చేపడుతున్నారని పేర్కొన్నారు. సర్వే నెంబర్191/డి, మధుర నగర్ కమాన్ నిజాంపేట్ నందు రూ. 500 కోట్ల విలువ చేసే దాదాపు 12ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, ఈ ప్రభుత్వ భూమిలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు కబ్జా చేయడానికి ప్రయత్నించగా, గతంలో 3 సంవత్సరాలుగా బిజెపి పోరాటం వల్ల రెవెన్యూ, మున్సిపల్ అధికారులు కూల్చివేయడం జరిగిందని, ఈ ప్రభుత్వ భూమి హక్కుల కోసం సంబంధించి హైకోర్టులో కేసుల (డబ్ల్యూపీ: 2695, 38374, 2836, 38312/2018, 2135/2019, 13792, 13931/2020, 11231/2023)కు సంబంధించి ఇద్దరు ప్రైవేట్ వ్యక్తులు ప్రభుత్వ భూమి(లావణ్య పట్టా) మాదే అని కోర్టు మెట్లు ఎక్కడ జరిగిందని తెలిపారు. హైకోర్టు నందు 8 కేసుల్లో (38312, 38374/2018, 11231/2023) 3 మాత్రమే మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని, వీటినందు కూడా ఇచ్చిన తీర్పు కూడా రెవెన్యూ, మున్సిపల్ అధికారులు సరైన కౌంటర్ సమర్పించకపోవడం, సహకరించడం, ప్రస్తుతం సర్వేనెంబర్ 191 /డి, ఫ్లాట్ నెంబర్ 115/ఏ,117/ఏ ప్రభుత్వ భూమిలో మున్సిపల్, హెచ్ఎండిఏ అనుమతులు ఏ విధంగా గతంలో పొందారని, వాటిని కోర్టులో సమర్పించి, నిర్మాణం సవ్యంగా జరిగే విధంగా ఒకేరోజులో (21/4/2023) కోర్టు ఉత్తర్వులు తెచ్చుకోవడం (డబ్ల్యూపీ : 11231/అక్టోబర్ 2023) చూస్తే ఆశ్చర్యంగా ఉందన్నారు. ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన రెవెన్యూ, మున్సిపల్ అధికారులే ఈ అనుమతులపై ప్రభుత్వ భూమికి సంబంధించి సరైన రికార్డులు కోర్టుకు సమర్పించాల్సిన అవసరం ఉందని, అవసరమైతే సర్వే చేసి ప్రభుత్వ భూమి కాదు అని తేల్చాల్సిన అధికారులే ఈ విధంగా నిర్లక్ష్యం వహించడం వల్ల ప్రభుత్వ భూమి ఎకరం కబ్జాకు గురైందని ఆకుల సతీష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'చైతన్య కన్స్ట్రక్షన్స్", "ఎలివేషన్ కంపెనీ ఆఫ్ ఇండియా" పేరుతో ప్రభుత్వ భూమి (లావణ్య పట్టా) నందు ప్రైవేట్ వెంచర్లో ఫ్లాట్ నెంబర్ గా చూపిస్తూ, అనుమతులు పొందారని, తప్పుడు ఆధారాలతో కోర్టు నుండి ఉత్తర్వులు తెచ్చుకున్నారని తెలిపారు. కానీ చూపిస్తున్న ప్లాట్ నెంబర్ సంబంధించి మున్సిపల్ కార్యాలయంలో సర్వే నెంబర్ 191 డి గ్రామపంచాయతీ వెంచర్ ఏర్పాటు చేసింది 2001-2002, కానీ ఈ వెంచర్లు ప్లాట్ నెంబర్ 117 లేదు కానీ, ఈ రెండు కన్స్ట్రక్షన్ కంపెనీలు 80 గుంటల స్థలం కొన్నట్టుగా చూపించుకోవడం, మళ్ళీ దాన్ని అమ్ముకోవడం చివరికి లచ్చురాజు అనే వ్యక్తి ఖరీదు చేసి డెవలప్మెంట్ ఇవ్వడం, డెవలప్మెంట్ తీసుకున్న కంపెనీలు కోర్టు ద్వారా నిర్మాణానికి ఇబ్బందులు లేకుండా ఉత్తర్వులు పొందడం, ఇదంతా చూస్తే రెవెన్యూ, మున్సిపల్ అధికారులు కావాలనే ప్రభుత్వ రికార్డుల



ప్రకారం ప్రభుత్వ భూమిని కాపాడకుండా అప్పనంగా ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టారని తీవ్రంగా ఆరోపించారు. దీనికి కారణం బీఆర్ఎస్ అధికార పార్టీ ప్రజా ప్రతినిధులేనని (ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, మేయర్ భర్త, కార్పొరేటర్లు) ఈ వెంచర్లో వాటదారులు. అంతేకాకుండా గ్రామపంచాయతీ వెంచర్191 (డి) 5 ఎకరాలలో విస్తరించి ఉండగా, 2004 సంవత్సరంలో రవికుమార్ రాజన్న వ్యక్తి 80 గుంటల స్థలం కొని మళ్లీ 2006లో 120 గుంటలు స్థలం అమ్మడం అదనంగా 40 గుంటల భూమి ఎక్కడ నుంచి వచ్చిందని, మళ్లీ 2014 వచ్చే వరకి అది వెంచర్‌గా చూపించడం జరిగిందని వివరించారు. ఈ విధంగా 80 గుంటల స్థలం సంబంధించి లింక్ డాక్యుమెంట్ లేకపోవడం, 80 గుంటలు 120 గుంటలు కావడం చూస్తేనే ప్రభుత్వ భూమిని చాలా క్రమ పద్ధతిలో కబ్జా చేసుకుని, పేపర్ మీద వెంచర్ వేసుకుని అనుమతులు తెచ్చుకొని, ఈరోజు నిర్మాణానికి ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారుల సహకారంతో సెలవు దినాల్లో కబ్జా చేసుకుని, ఫెన్సింగ్ వేసుకోవడం జరిగిందని సతీష్ ఆరోపించారు. ఇటీవల బీజేపీ ఫిర్యాదు మేరకు రెవెన్యూ మున్సిపల్ అధికారులు ఈ నెల 18న కూల్చివేసినా మళ్లీ నిర్మాణ పనులు కొనసాగిస్తున్నారని, ప్రస్తుతం రెండు కన్స్ట్రక్షన్ కంపెనీలు ఆక్రమించుకున్న స్థలం గురించి కె. నర్సింగరావు అనే వ్యక్తి కూడా లావణ్య పట్ట భూమి మాదే అని హైకోర్టులో 5 పిటిషన్ వేశారని, ఇప్పటివరకు " పిటీషన్లు పెండింగ్లోనే ఉండగా 2021 ఇదే ప్రభుత్వ భూమికి (లావణ్య పట్టా) గతంలో ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తే (25-7-2021)రెవెన్యూ అధికారులు కూల్చివేశారన్నారు. ఈ ప్రభుత్వ భూమిలోనే



కొందరికి జీవో 59 కింద రెగ్యులర్ చేయడం, మిగిలిన 11 ఎకరాల్లో చిన్న, చిన్న నిర్మాణాలు, చీరలతో మావే ప్లాట్లని ఫెన్సింగ్ గట్టుకొని పేరు రాసి పెట్టుకున్న ఈ ప్రభుత్వ భూములు కబ్జా జరిగితే కూల్చిసిన రెవెన్యూ అధికారులు ఇప్పుడు భవన నిర్మాణ దారుడు ప్రభుత్వ భూమి కబ్జా పెట్టడం, నిర్మాణపనులు మొదలుపెట్టగా ప్రత్యక్షంగా, పరోక్షంగా రెవెన్యూ, మున్సిపల్, గత బిఆర్ఎస్ అధికార పార్టీ ప్రజాప్రతినిధులు సహకరిస్తూ, సర్వేనెంబర్ తప్పైనా, ఫ్లాట్ నెంబర్ తప్పయినా, ప్రభుత్వ భూమిని ప్రైవేటు భూమిగా చూపిస్తూ, జీహెచ్ఎంసీ అనుమతులు కోర్టు తీర్పులు తెచ్చి కబ్జా చేసినా సహకరిస్తున్న వైఖరి వల్ల ప్రభుత్వ సంపద ప్రజావసరాలకి లేకుండా పోతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి, కబ్జాలపై చర్యలు తీసుకుంటున్న వైఖరి అభినందనీయమైనా నిజాంపేట్ కార్పొరేషన్ నందు మున్సిపల్ కమిషనర్, ఎమ్మార్వో ఇప్పటికీ టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు చెప్పినట్లే నడుచుకోవడం వల్ల 12 నెంబర్ నందు ప్రభుత్వ భూమి కబ్జాలు ఉన్నాయని, రూ.500 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపి కాపాడాలని ఆకుల సతీష్‌తో పాటు బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. తక్షణమే రెవెన్యూ అధికారులు రికార్డులను పరిశీలించి, సర్వే, చేసి ప్రభుత్వ భూమిని గుర్తించి, సర్వే నెంబర్ 191 కేసులను పరిశీలించడమే కాకుండా, చైతన్య, ఎలివేటర్స్ కన్స్ట్రక్షన్ కంపెనీలో ప్రభుత్వ భూమి కబ్జా, ఫెన్సింగ్ తక్షణమే కూల్చివేయాలని, ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొన్న అందరిపై, బిఆర్ఎస్ ప్రతినిధులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని బోర్డ్ ఏర్పాటు చేసి, ప్రజా అవసరాలకు (కమ్యూనిటీ హాల్ నిర్మాణాలు) వినియోగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూమిపై వివాదం నడుస్తుండగా నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్ 05-10-2023న లోకల్ బాడీ అనుమతులు ఏ విధంగా ఇచ్చారని ప్రశ్నించారు. రెవెన్యూ శాఖ నుండి సరైన పత్రాలు లేకుండా అనుమతులు పొందడంపై నివేదిక తెప్పించుకొని, ప్రభుత్వ భూములకు హెచ్ఎండీఏ తప్పుడు అనుమతులు రద్దు చేయాలని, రూ.500 కోట్ల ప్రభుత్వ ఆస్తిని రక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ కార్యవర్గ సభ్యులు కాశి, ఉపాధ్యక్షులు సత్యనారాయణ, సెక్రటరీలు శేషారావు, సుధాకర్ రెడ్డి, అరుణ్, అధికార ప్రతినిధి కౌశిక్ నాయుడు, కార్యవర్గ సభ్యులు సతీష్ కృష్ణ, కిసాన్ మోర్చా అధ్యక్షులు ప్రసాద్ రాజు, ఉపాధ్యక్షులు మాధవరావు, ప్రధాన కార్యదర్శి భూపాల్ రెడ్డి, ఓ బి సి మోర్చ ప్రధాన కార్యదర్శి ముఖేష్, 7వ డివిజన్ ఇంచార్జ్ జక్కుల రవి యాదవ్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొంకి రాము తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ షెడ్లకు నిలయంగా

# సికింద్రాబాద్ సర్కిల్

**టౌన్ ప్లానింగ్ అధికారుల కన్ను సైగల్లోనే అక్రమ షెడ్ల నిర్మాణం**
**ఇప్పటివరకు నోటీసు ఇవ్వని సిబ్బంది, అధికారులు**
**అక్రమ షెడ్లతో ప్రమాదం పొంచి ఉందని స్థానికుల ఆందోళన**
**జోనల్ కమిషనర్ రవి కిరణ్ అందుబాటులో ఉండరు, సమస్యలపై స్పందించరు.?**





తార్నాక (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలోని పలు డివిజన్ లలో అక్రమ షెడ్ల లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది అక్రమ షెడ్లను కట్టడి చేయడంలో పూర్తిగా విఫలం చెందారు. అక్రమ షెడ్ల నిర్మాణదారులతో ముందుగానే చేతులు కలిపి ఎన్ని ఫిర్యాదులు వచ్చిన చర్యలు తీసుకోలేదంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మెట్టుగూడ డివిజన్ పరిధిలోని విజయ పూరి కాలనీ నందు నర్సింగ్ కాలేజీ ముందు అక్రమ షెడ్ నిర్మాణం జరుగుతున్న ఇప్పటివరకు నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకున్న పాపాన పోలేదు. దానికి తోడు తార్నాక చౌరస్తా వద్ద హెచ్ పీ పెట్రోల్ పంపు పక్కన అక్రమ షెడ్ నిర్మాణం జరుగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు ఇప్పటివరకు నోటీసులు ఇవ్వకపోగా అక్రమ నిర్మాణ పనులు అడ్డుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. సాక్షాత్ డిప్యూటీ మేయర్ ప్రాతినిధ్యం వహిస్తున్న డివిజన్, నియోజకవర్గ పరిధిలో అక్రమ షెడ్ల నిర్మాణాలు జరుగుతుంటే అధికారులు లంచాలు తీసుకుని మౌనవహించడం ఎంతవరకు సమంజసం అని ప్రజలు మండిపడుతున్నారు. ఈ అక్రమ షెడ్ల నిర్మాణం వెనక న్యాక్ ఇంజనీర్లకు, సెక్షన్ అధికారికి భారీగా మామూళ్లు అందయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైన ఆక్రమ షెడ్లను తొలగిస్తారో లేక లంచాలు తీసుకున్నాము కదా అని వదిలేస్తారో వేచి చూడాలి.

### జోనల్ కమిషనర్ చర్యలు తీసుకోరా.? స్పందించరా.?

నార్త్ జోన్ జోనల్ కమిషనర్ రవికిరణ్ అసలు డ్యూటీ చేస్తున్నారా.? ఉన్నారా.? అన్నట్లుగా మారింది పరిస్థితి. అవినీతి అక్రమ నిర్మాణాలపై ప్రజల సమస్యలపై జోనల్ కమిషనర్ అసలు స్పందించడం లేదని కార్యాలయంలో కలవడానికి వెళ్లిన ఎప్పుడు అందుబాటులో ఉండరన్న ఆరోపణలు ఉన్నాయి. సిబ్బందిని అడగగా సార్ మీటింగ్ కు వెళ్లారు అని చెప్పడం తప్ప ఏనాడు ఎవరికి కనిపించలేదని ఇప్పటివరకు చాలామంది మీడియా సిబ్బందికి కూడా జోనల్ కమిషనర్ రవికిరణ్ ని చూడలేదని అవాక్కవుతున్నారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు తీరుస్తూ అవినీతి అక్రమాలపై చర్యలు తీసుకోవలసిన నార్త్ జోన్ జోనల్ కమిషనర్ ఎవరికీ అందుబాటులో ఉండక చర్యలు తీసుకోక ఎవరికోసం డ్యూటీ చేస్తున్నారో.? ఏం డ్యూటీ చేస్తున్నారో.? జిహెచ్ఎంసి కమిషనర్ కి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కె తెలియాలని ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

## సింగరేణి యూనియన్ ఎన్నికల్లో

# ఐఎన్'టీయూసీదే హవా

**నేడు సింగరేణి కార్మిక సంఘం ఎన్నికలు**
**బరిలో నిలిచిన ప్రధాన సంఘాలు**
**కాంగ్రెస్ మద్దతుదారు సంఘం ఐఎన్'టీయూసీదే గెలుపు**
**సిపిఐ అనుబంధం ఏఐటీయూసీ గట్టి పోటీ ఇచ్చే అవకాశం**







రామగుండం ( ప్రశ్న న్యూస్ ) తెలంగాణలో నేడు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ యూనియన్ ఎన్నికలు జరగనున్నాయి. ఈ మేరకు తాజా అసెంబ్లీ ఎన్నికల్లో మెజారిటీ సాధించిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఇదే నెలలో వెల్లడైన ఫలితాల్లో అత్యధిక స్థానాలు గెలిచిన కాంగ్రెస్ మరోసారి ఎన్నికల్లో సత్తా చాటేందుకు ఉవ్విలూరుతోంది. ఈ మేరకు అదిలాబాద్ నుంచి కొత్తగూడెం , ఇల్లందు మణుగూరు వరకు ఉన్న సింగరేణి సంస్థలో జరిగే ఎన్నికల్లో అధికార పార్టీ అనుబంధ సంస్థ ఐఎన్'టీయూసీదే హవా కనిపిస్తోంది. కోల్ బెల్ట్ పరిధిలోని వివిధజిల్లాల మంత్రులు , ఎమ్మెల్యేలు ఇప్పటికే తమ అనుబంధ సంఘం ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ సంఘాన్ని గెలిపించాలని ప్రచారం చేశారు. మంత్రులు శ్రీధర్ బాబు , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, కొండ సురేఖ , రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ , చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి , నుంచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల ఎమ్మెల్యే వరకు అంతా తమ సంఘాల తరుపున ప్రచారం చేశారు.ఇదే సమయంలో తమ సంఘం తప్పక గెలుస్తుందని అధికార కాంగ్రెస్ ధీమా వ్యక్తం చేస్తోంది. ఈసారి గుర్తింపు సంఘంగా అవుర్భవించబోయేది కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘమే అని కోల్ బెల్ట్ కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు విశ్వాసం వ్యక్తం చేశారు.నల్ల బంగారాన్ని వెలికితీస్తూ ప్రపంచానికి వెలుగులను పంచుతున్న సింగరేణి సంస్థలో రాజకీయ రగడ అంటుకుంది.సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సంస్థలో ఎన్నికల సందడి జోరందుకుంది. ఈ మేరకు విజయమే లక్ష్యంగా కార్మిక సంఘాలు విస్తృత ప్రచారాలు నిర్వహిస్తున్నాయి.

అగ్రనేతల రాజీనామాలతో అనూహ్యంగా బీఆర్ఎస్ అనుబంధ సంస్థ టీబిజీకేఎస్ చతికిలపడడంతో ఏఐటియూసీ ఐఎన్?టియూసీ , యూనియన్ల మధ్యే ప్రధాన పోటీ కొనసాగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

ఈ క్రమంలోనే 40 వేల మంది గని కార్మికులు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. గుర్తింపు సంఘం హోదాను దక్కించుకునేందుకు కార్మిక సంఘాలు విస్తృత ప్రచారంతో ఉరకలేస్తున్నాయి. కాంగ్రెస్,సీపీఐ అనుబంధ సంఘాలతో పాటు మిగితా కార్మిక సంఘాలు గుర్తింపు సంఘం ఎన్నికలను కీలకంగా భావిస్తున్నాయి .

### ఎంత మంది ఓటు వినియోగించుకోనున్నారంటే....

ప్రాంతం : ఉత్తర తెలంగాణ
జిల్లాలు : ఆరు జిల్లాలు
పరిధి : 350 కిలోమీటర్లు
ఏరియాలు : 11
అండర్ గ్రౌండ్ మైన్స్ - 23
ఓపెన్ కాస్టు గనులు - 19

వీటి ద్వారా నిత్యం బొగ్గును వెలికితీస్తూ భారతదేశానికే వెలుగులు పంచుతోంది సిరులవేణి.

134 ఏళ్లకుపైగా చరిత్ర గల సింగరేణి సంస్థలో ప్రస్తుతం రెగ్యూలర్ కార్మికులు, ఉద్యోగులు కలిపి 42 వేల మంది ఉన్నారు. మరో 30 వేల మంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారు.

నేడు జరిగే గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో మాత్రం అధికారులు కాకుండా దాదాపు 40 వేల మంది కార్మికులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

10 స్థానాల్లో 9 సీట్లను కైవసం చేసుకున్న కాంగ్రెస్ :

### అసెంబ్లీ స్థానాలు.ఎం

ఆసిఫాబాద్, బెల్లంపల్లి, మంచిర్యాల, చెన్నూర్, రామగుండం, మంథని, భూపాలపల్లి, కొత్తగూడెం, ఇల్లందు, పినపాక, సత్తుపల్లి ఇలా మొత్తం 11 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో సింగరేణి విస్తరించి ఉంది.

### పార్లమెంట్ స్థానాలు..

ఆదిలాబాద్, పెద్దపల్లి, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం లోక్‌సభ స్థానాల పరిధిలో సింగరేణి కార్యకలాపాలు సాగుతున్నాయి.

ఇటీవలే జరిగిన శాసనసభ ఎన్నికల్లో కోల్ బెల్ట్ ఏరియాలో ఉన్న మొత్తం 11 అసెంబ్లీ సీట్లలో ఒక్క ఆసిఫాబాద్ మినహా 9 సీట్లను కాంగ్రెస్ కైవసం చేసుకుంది.

కొత్తగూడెం స్థానంలో మాత్రం కాంగ్రెస్ మిత్రపక్షం సీపీఐ గెలుపొందింది.

### హైకోర్టు ఆదేశాలతో కదిలిన ఎన్నికలు..

మరోవైపు తాజా అసెంబ్లీ ఎన్నికలతో పోల్చితే యూనియన్ ఫలితాలు భిన్నంగా ఉంటాయని కార్మిక సంఘాల నేతలు భావిస్తున్నట్లు తెలుస్తోంది.

### రాజకీయ పార్టీల ఆరాటం..

సింగరేణి కార్మికుల్లో పట్టు సాధిస్తేనే రాజకీయంగా తమ ప్రాబల్యం కాపాడుకున్నట్టవుతుందని రాజకీయ పార్టీలు ఆరాటపడుతున్నాయి.

కోల్ బెల్ట్ రీజియన్ పరిధిలోని మంత్రులు, ఎమ్మెల్యేలు, అందుకోసం సింగరేణిలో అనుబంధ యూనియన్లను గెలిపించుకునేందుకు ప్రయత్నాలు జోరుగా కొనసాగిస్తున్నారు.

ఏడాదిన్నర కాలంగా ఎన్నికలు వాయిదా పడుతుండటంతో కార్మిక సంఘాలు ఎన్నికల కోసం న్యాయ పోరాటాన్ని కొనసాగించాయి. ఎట్టకేలకు హైకోర్టు ఆదేశాలతో బొగ్గు గనులపై ప్రచారాన్ని ఉద్ధృతం చేశాయి.

### ఏ ఏ సంఘం ఎన్నిసార్లు గెలిచారు..

6 సార్లు సీపీఐ అనుబంధ సంఘానిదే గుర్తింపు హోదా

సింగరేణిలో ఇప్పటివరకు 6 సార్లు గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు జరిగగా, సిపిఐ అనుబంధ కార్మిక సంఘం ఏఐటీయుసి 3సార్లు, కాంగ్రెస్ అనుబంధ ఐఎన్'టీయుసీ ఒకసారి, బీఆర్'ఎస్ అనుబంధ తెబొగకాసం రెండుసార్లు విజయం సాధించాయి.

ప్రస్తుత ఎన్నికల్లో 13 కార్మిక సంఘాలు గుర్తింపు హోదా కోసం ఎన్నికల బరిలో తలపడుతున్నాయి.

సీఐటీయూ , బీఎంఎస్ ,హెచ్.ఎం.ఎస్ జాతీయ సంఘాలు ప్రాతినిధ్యం కోసం పావులు కదుపుతున్నాయి.

సింగరేణి కార్మికుల సంక్షేమం, ప్రయోజనాలు తమ హయాంలోనే కల్పించామని జాతీయ కార్మిక సంఘాలు నేతలు పోటాపోటీగా ప్రచారం చేసుకుంటున్నారు.

### గులాబీ సంఘం పై తీవ్ర విమర్శలు..

పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం, గుర్తింపు సంఘం అధికారంలో ఉన్నా కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదనే అపవాదును మూటగట్టుకుందని గులాబీ పార్టీపై విమర్శనాస్త్రాలను సంధిస్తున్నారు.

గత బీఆర్ఎస్ తెబొకకాసం గుర్తింపు సంఘంపై తీవ్ర ఆరోపణలు

కారుణ్య నియమాకాల వ్యవహారంలో మెడికల్ బోర్డులో భారీ ఎత్తున అవినీతి జరిగిందని గత గుర్తింపు సంఘంపై తీవ్ర ఆరోపణలున్నాయి. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినందున తమ యూనియన్ గెలిస్తే సమస్యలు పరిష్కారిస్తామని ఐఎన్టీయూసీ ప్రచారం చేస్తోంది.కాంగ్రెస్ సంఘాన్ని ఎన్నుకుంటే మళ్లీ తిప్పలు తప్పవని ఏఐటీయూసీ కౌంటర్ ప్రచారాలను ముమ్మరం చేస్తోంది.అసెంబ్లీ ఎన్నికల్లో కలిసి పోటీ చేసిన పార్టీలు, కోల్ బెల్ట్ ఎన్నికల్లో మాత్రం ప్రత్యర్ధులుగా తలపడుతుండడం ఆసక్తికరంగా మారింది. ఇటు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న తొలి ఎన్నికలివే కావడంతో ఆ పార్టీ ఎమ్మెల్యేలకు, మంత్రులకు గుర్తింపు హోదా సాధించడం కీలకంగా మారడం విశేషం.

ప్రజాప్రశ్న



# వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా ఏపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా కణితి మల్లేశ్వరి



**అమలాపురం :** వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా(డబ్ల్యూ పి ఐ) ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి కి చెందిన కణితి మల్లేశ్వరి నియమితులైనారు. ఈ మేరకు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దేవాదుల సూర్యనారాయణమూర్తి నియమిస్తూ నియామకపత్రాన్ని అందజేశారు. కణితి మల్లేశ్వరి ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం తూర్పుగోదావరి జిల్లా మహిళా అధ్యక్షురాలు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఓ బి సి మహిళా సెక్రెటరీ గా పనిచేస్తున్నారు.ఆమె సేవా కార్యక్రమాలను గుర్తించి ఆమెను వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా నియమించినట్లు సూర్యనారాయణమూర్తి తెలిపారు.ఈ సందర్భంగా మల్లీశ్వరి మాట్లాడుతూ వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీని రాష్ట్రవ్యాప్తంగా బలోపేతం చేయడానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.ముఖ్యంగా రాష్ట్రం లో శ్రామికులు వారి సమస్యలు, మహిళలు ఎదురుకొంటున్న సమస్యలపై పార్టీ పరంగా పోరాటం చేస్తానని అన్నారు.

## సింగరేణిలో గుర్తింపు సంగం ఎన్నికలకు సర్వం సిద్ధం

**కొత్తగూడెం** సింగరేణి కాలరీస్ సంస్థలో గుర్తింపు సంగం ఎన్నికలకు సర్వం సిద్ధం అయింది. బుధవారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరగనుంది. తరువాత సుభాష్ కాలనీ సింగరేణి ఫంక్షన్ హాల్లో కౌంటింగ్, పలితాలు వెల్లడిస్తారు. భూపాలపల్లిలో ఓటు హక్కు వినియోగించు కోనున్న కార్మికులు 5410 మంది. పోలింగ్ కేంద్రాలు 09 వున్నాయి. బ్యాలెట్ పద్దతిలో సీక్రెట్ ఓటింగ్ వుంటుంది. పోటీలో 13 గుర్తింపు యూనియన్లు వున్నాయి. భూపాలపల్లిలో ఐఎన్టీయూసి, ఏఐటీయూసీ మధ్య తీవ్ర పోటీ వుంది.

## ఆటో బోల్తా ..నలుగురికి గాయాలు

**విశాఖపట్నం** విశాఖ యారాడ విలేజ్ లో ఆటో బోల్తాపడింది. ఘటనలో డ్రైవర్ కి తలకు బలమైన గాయాలు అయ్యాయి. ప్రయాణికుల్లో ఒక వ్యక్తికి కాలు విరిగిపోయింది మరో ఇద్దరు ముగ్గరికి స్వల్ప గాయాలు అయ్యాయి. ప్రయాణికులు బెంగాలీ వాసులుగా సమాచారం. న న్యూ పోర్ట్ పోలీస్ స్టేషన్ పోలీసులు విచారిస్తున్నారు.

## ఘనంగా పత్తికొండ టిడిపి ఇన్చార్జి కేఈ శ్యాంబాబు జన్మదిన వేడుకలు



**తుగ్గలి:** మండల కేంద్రమైన తుగ్గలిలోని ఎంపీడీవో కార్యాలయ సమీపంలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం రోజున పత్తికొండ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి శ్యామ్ కుమార్ జన్మదిన వేడుకలను మండల టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల టిడిపి నాయకులు మాట్లాడుతూ వచ్చే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ తప్పక విజయం సాధిస్తుందని,తెలుగుదేశం పార్టీకి కంచుకోటైన పత్తికొండలో కూడా శ్యాం బాబు తప్పకుండా విజయం సాధిస్తుందని వారు తెలియజేశారు. పత్తికొండ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్యాంబాబు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు తెలియజేశారు.ఈ యొక్క కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఆర్.తిరుపాల్ నాయుడు పార్టీ రాష్ట్ర కార్యదర్శి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తిని వెంకట రాముడు,ఎద్దులదొడ్డి గ్రామ సర్పంచ్ రాముల విజయ్,ఎర్రగుడి గ్రామ మాజీ సర్పంచ్ బీసీ వెంకటస్వామి,మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు బి చంద్రశేఖర్ యాదవ్, బీసీ సెల్ మండల అధ్యక్షులు సంఘాల కృష్ణ, తెలుగు మహిళ మండల అధ్యక్షురాలు ఎన్ ఈరమ్మ, తెలుగు రైతు సంఘం మండల అధ్యక్షులు రాతన మైరాముడు,తెలుగు యువత మండల అధ్యక్షులు సత్య ప్రకాష్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు చెన్నంపల్లి సత్తార్,మండల పార్టీ ఉపాధ్యక్షులు పి వెంకట రాముడు చౌదరి, ఎద్దులదొడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీనివాసులు గౌడ్,వీరేష్ గౌడ్,నునుసురాళ్ల మహేష్ గౌడ్,నల్లగుండ్ల రవి, పెండేకల్ మాజీ సర్పంచ్ వీరేష్,రాంపల్లి మాజీ ఎంపిటిసి శ్రీనివాసులు,ఏకాశి కృష్ణ గోపాల్ నాయుడు, రామ నాయుడు,బొందిమడుగుల గ్రామ పంచాయతీ సలహాదారుడు ఎస్ ప్రతాప్ యాదవ్,ముక్కెళ్ళ గ్రామ పంచాయతీ సలహాదారుడు తలారీ రామచంద్ర,కోతికొండ గ్రామ నాయకులు డీలర్ అయ్యన్న,రంగయ్య, మామలకుంట గ్రామ నాయకులు డీలర్ తిమ్మప్ప,ఎడవల్లి తిమ్మప్ప,బీసీ సెల్ మండల కార్యదర్శి గిరిగెట్ల మల్లికార్జున,అమీనాబాద్ మాజీ సర్పంచ్ వి వెంకట్ రెడ్డి,రాతన మాజీ ఎంపిటిసి మారన్న,తుగ్గలి మాజీ ఎంపిటిసి వల్లే వెంకటేష్,యూనిట్ ఇన్చార్జి కృష్ణయ్య,రాతన కృష్ణమూర్తి చౌదరి,రైతు సంఘం అధికార ప్రతినిధి చక్రపాణి,ఎస్టీ సెల్ నాయకులు తులసి నాయక్,చెన్నంపల్లి సంజీవ చౌదరి,రాంపురం సీనియర్ నాయకులు దేవేంద్ర,టిఎన్టియుసి నాయకులు కే పకీరప్ప,అమినేబాదు నాయకులు కొండన్న,రాంబాబు తదితర గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు హాజరయ్యారు.

## తెలంగాణ అభివృద్ధికి సంపూర్ణ సహకారం

**న్యూఢిల్లీ :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన తరువాత తొలిసారి ముఖ్యమంత్రి హోదాలో ప్రధాని మోదీని కలిశారు రేవంత్ రెడ్డి. ఈయనతో పాటు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కూడా ఉన్నారు. తెలంగాణ సంక్షేమం, అభివృద్దిని పరుగులు పెట్టించేందుకు ఇప్పటికే కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా పలు సంక్షేమ పథకాలను కూడా ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఇక కేంద్రం నుంచి రావల్సిన నిధులు, పాత బకాయిలు, పెండింగ్ లో ఉన్న బిల్లులపై చర్చించారు. రేవంత్ రెడ్డి చెప్పిన వాటిని తప్పకుండా అమలు చేస్తామని మోదీ హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది.విభజన హామీకి సంబంధించిన పెండింగ్ నిధులు, పెండింగ్ ప్రాజెక్టుల మంజూరు కోసం కేంద్రాన్ని అభ్యర్థించారు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి. రాష్ట్ర పురోగతికి అవసరమైన విన్నపాల జాబితా పట్టుకుని రేవంత్, విక్రమార్క ఢిల్లీకి వెళ్లారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలతో పాటు రాష్ట్రానికి రావాల్సిన వివిధ రకాల గ్రాంట్లు, పెండింగ్ నిధుల గురించి ప్రస్తావించినట్లు తెలుస్తోంది. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి పథకం కింద రాష్ట్రానికి నిధులు రావాల్సి ఉంది. ఈ పథకం కింద హైదరాబాద్ మినహా అప్పటి ఉమ్మడి తొమ్మిది జిల్లాలకు 50 కోట్ల చొప్పున 450 కోట్లు రావాల్సి ఉంది.

గత మూడేళ్లకు సంబంధించి 1,350 కోట్ల రూపాయల గ్రాంటు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిని విడుదల చేయాలని ప్రధాని మోదీని, సీఎం రేవంత్ కోరినట్లు తెలుస్తోంది.అలాగే కృష్ణా జలాల పంపకాలపై కూడా చర్చ జరిగినట్లు సమాచారం. ఎందుకంటే తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరుగుతున్న క్రమంలో అటు ఏపీ, ఇటు తెలంగాణ పోలీసులు నాగార్జున సాగర్ ప్రాజెక్టు వద్ద భారీగా మోహించారు. ఏపీ పరిధిలో ఉన్న గేట్లకు కంచె ఏర్పాటు చేశారు. తమ నీళ్లను తాము వినియోగించుకుంటున్నామని చెప్పారు అక్కడి ఇరిగేషన్ అధికారులు. ఈ క్రమంలో రేవంత్ రెడ్డి స్పందిస్తూ రాబోయేది తమ ప్రభుత్వం అని నీటి పంపకాలపై ఇరు రాష్ట్రాల ఉన్నతాధికారులతో కూర్చొని చర్చించుకుంటామన్నారు.

## ఈనెల 29న జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు

**- జిల్లా యువజన,క్రీడల అధికారి డా. కోరుకంటి రవికుమార్**



**జగిత్యాల** జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు ఈనెల 29న ఎస్.కె.ఎన్.ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, ధర్మపురి రోడ్డులో నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన మరియు క్రీడల అధికారి డాక్టర్ కోరుకంటిరవికుమార్ తెలిపారు. జగిత్యాల జిల్లాకు సంబంధించిన కళాకారులు జానపద నృత్యం జానపద పాటలు (గ్రూప్, సోలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని, దీంతోపాటు లైఫ్ స్కిల్ కాంపోనెంట్ (కథ రచన,పోస్టర్ మేకింగ్, భావ ప్రకటన, మరియు ఫోటోగ్రఫీ) పోటీలను నిర్వహించి ప్రతి అంశంలోని విజేతలను నిర్ణయించి జనవరి 6న హైదరాబాద్ లో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలకు పంపుతున్నానట్లు ఆయనతెలియచేశారు. పోటీల్లో పాల్గొనే యువతీ యువకుల వయస్సు 15 సంవత్సరాల నుండి 29 సంవత్సరాలలోపు ఉండాలని, పోటీలలో పాల్గొనే అంశానికి సంబంధించిన సామాగ్రిని కళాకారులు తమ వెంటతీసుకురావాలని సూచించారు. ఇతర సమాచారం కోసం జిల్లా యువజన, క్రీడల శాఖకార్యాలయముకు లేదా 9704061725 నెంబర్ కి ఫోన్ చేసి సంప్రదించాలని ఆయన కోరారు.

## క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం ఎంతో లభిస్తుంది

**నందికొట్కూర్** నందికొట్కూరు పట్టణంలోని 21వ వార్డులో కబడ్డీ క్రీడాకారులకు పోటీలలో పాల్గొనే బాలుర జట్టుకు నంద్యాల తెదేపా పార్లమెంటు ఇంచార్జి మాండ్ర శివానందరెడ్డి దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ. కబడి క్రీడకు రాష్ట్రంలో ఆదరణ లభిస్తుందని, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేసేందుకు అసోసియేషన్ కృషి చేస్తోందన్నారు. క్రీడలకు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంతో ప్రాదనత ఇచ్చేవారని గుర్తు చేశారు గ్రామీణ క్రీడలను వెలికి తీసేందుకే ఈ యొక్క కబడ్డీ పోటీలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు క్రీడాకారులు మంచి నైపుణ్యంతో మంచి పేరుతీసుకురావాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో క్రీడాకారులు శివ కుమార్ శివ రాము మహేష్ శ్రీకాంత్ సిసింద్రీ నాయుడు వెంకటేష్ సురేష్ అలాగే నాయకులు ముర్తుజావాలి జాకీర్ జమీల్తదితరులు పాల్గొనడం జరిగినది.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటిరంగా

**- మాజీ ఎమ్మెల్యే యీలి నాని**



**తాడేపల్లిగూడెం** స్థానిక తణుకు రోడ్ లో గల వంగవీటి రంగా గారి 35 వ వర్ధంతి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే యీలి పాల్గొన్నారు . రంగా విగ్రహానికి మాజీ ఎమ్మెల్యేయీలి పూలమాలలు వేసిన వాళ్ళు అర్పించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే యీలినాని మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ వంగవీటి మోహన్ రంగాఅన్నారు. యువజన సంఘం అధ్యక్షుడు మెరుగు రాజు గోపాల్,నిమ్మకాయ, కర్రీ సత్యనారాయణ, స్థానిక నాయకులు దాట్ల జగన్నాథ రాజు, మాజీ వైస్ చైర్మన్ మారిసెట్ సుబ్బారావు, పాలూరి సాయికృష్ణ ఆధ్వర్యంలో రంగా గారి వర్ధంతి జరిగింది, , మాజీ వైస్ చైర్మన్యెగిన నాగబాబు,యస్వీ ఆర్ సేవ సమితి భోగి రెడ్డి రాము , పడమరవిప్పర్రు బోనం శ్రీరామ్ మూర్తి , కిలాడి ప్రసాద్ . మాజీ కౌన్సిలర్ తాటికాయలు విర్రన్న , గొర్ల మహారాజు, అమలాపురం వెంకన్న,శ్రీరాముని నాగేశ్వరరావు, ఆరాధ్యుల అప్పాజీ, పిల్లా నరసింహంరావు, రాకుర్తి, సత్యనారాయణ, పాలూరు నాగేశ్వరావు, వై వి నాయుడు, పుల్లా అన్నవరం, నార్పురెడ్డి దొరబాబు, బల్లినీడి కృష్ణ, లింగాలశేషు, నక్క వాసు, మాకా దుర్గ బాబు, ఆలపాటి కళ్యాణ్,పుప్పాల శివాజీ,యడ్లపల్లి శ్రీరామ్, గంధం హరి, యలబోలు ప్రసాద్, పల్లి సతీష్, పల్లె భాస్కర్, పాతూరు యూత్ సభ్యులు, కొబ్బరికాయలు యూత్,నిమ్మకాయల యూత్, సావిత్రిపేట యూత్, చిరంజీవి యువత సభ్యులు పాల్గొని రంగా గారికి నివాళి అర్పించారు.

## తాడేపల్లిగూడెంలో ఆడుదాం ఆంధ్ర క్రీడలు పోటీలు

**- ప్రారంభించిన డిప్యూటీ సీఎం తనయుడు కొట్టు విశాల్**




**తాడేపల్లిగూడెం** పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగాక్రీడలుపోటీలను డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ తనయుడు కొట్టు విశాల్ప్రారంభించారు. తొలుత పట్టణంలో పెద్దఎత్తున ఆడుదాం ఆంధ్ర పేరుమీద భారీ ర్యాలీనిర్వహించారు.

తాలూకా ఆఫీస్ సెంటర్ నుండి ప్రారంభమైన ఈర్యాలీ మెయిన్ రోడ్, పోలీస్ ఐలాండ్ సర్కిల్ మీదుగానిర్వహించారు. అనంతరం పట్టణంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రాంగణంలో క్రీడలుపోటీలను ఆయన ప్రారంభించారు. క్రీడాకారులతో కబడ్డీ, వాలీబాల్, క్రికెట్ ఆటలను ఆడి క్రీడాకారులను ఉత్సహపరిచారు.ఈ సందర్భంగా కొట్టు విశాల్ మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయాలని ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టడంజరిగిందన్నారు. 47రోజుల పాటు రాష్ట్ర ప్రభుత్వం ఈ ఆటల పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏ ప్రభుత్వం కూడా ఇటువంటి కార్యక్రమాన్ని తీసుకురాలేదని ఇలాంటి సదావకాశాన్ని విద్యార్థులు,క్రీడాకారులు అందిపుచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కర్రీ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ అనపర్తి శామ్యూల్, సీజీఎఫ్ కమిటీ ససభ్యులు కర్రీ భాస్కరరావు,ఏఎంసి చైర్మన్ ముప్పిడి సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సునామి వచ్చి 18 ఏళ్లు పూర్తి

**- గంగమ్మకు పూజలు జరిపిన మత్స్యకార కుటుంబాలు**

**విశాఖపట్నం** 18 ఏళ్ల క్రితం సునామి వచ్చి విశాఖ నగరం అంతా అల్లకోల్లో లం అయింది. అప్పటి నుండి ప్రతి ఏటా గంగమ్మ తల్లికి మత్స్యకార కుటుంబాలన్నీ పూజలు నిర్వహించి పసుపు కుంకుమ సమర్పించి, పాలాభి షేకాలు చేస్తున్నారు. దీనిలో భాగంగా నేడు విశాఖలో సునామీ రాకుండా ఉండాలని సకల ప్రజలను కాపాడాలని గంగమ్మకు మత్స్యకారులు, స్థానిక ప్రజలుప్రత్యేక పూజలు చేశారు. పూజ లు నిర్వహిస్తే ఎటువంటి తుఫానులు రాకుండా గంగమ్మ తల్లి శాంతిస్తుందని స్థానిక మత్స్యకార మహిళలు అన్నా రు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున గంగపుత్రులు పాల్గొని సాగరంలోకి పసుపు కుంకుమ అందజేశారు. ఇదం తా విశాఖ లో మూడవ జోన్ 19 వ వార్డు పెదవాల్తేరు పరిధిలోని పెదజా లార్ పేట గ్రామ దేవత మత్స్యకారుల సంఘం ఆధ్వర్యంలో గంగమ్మకు పాలా భిషేకంతో పాటు ప్రత్యేక పూజలు చేశారు.

## చంద్రబాబు వంటి వ్యక్తిని ఇంతవరకు చూడలేదు

**తిరుమల** టీడీపీ అధినేత చంద్రబాబుపై ఏపీ డిప్యూటీ సీఎం నారాయణ స్వామి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. చంద్రబాబు వంటి వ్యక్తిని ఇంతవరకూ చూడలేదని మండిపడ్డారు.ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ తో పాటు జనసేనాని పవన్ కల్యాణ్ పై గతంలో చంద్రబాబు విమర్శలు చేశారని నారాయణ స్వామి గుర్తు చేశారు.కానీ ఇప్పుడు వాళ్లనే పక్కన పెట్టుకున్నారని విమర్శించారు.పొత్తులతో అధికారంలోకి రావాలని చంద్రబాబు చూస్తున్నార న్నారు.అభ్యర్థుల మార్పు పార్టీ అంతర్గత విషయమని నారాయణ స్వామి స్పష్టం చేశారు.అలాగే రాష్ట్రంలో కరోనా గురించి ఎవరూ భయపడాల్సిన పని లేదని చెప్పారు.ఏపీ ప్రభుత్వ అన్ని విధాల అప్రమత్తంగా ఉందని తెలిపారు.

## జనసేన అధ్వర్యంలో ఓటు హక్కు అవగాహన ర్యాలీ

**పెందుర్తి** ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించేందుకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో అవగాహన కల్పిస్తున్నట్లు విశాఖ జిల్లా జనసేన పార్టీ రూరల్ అధ్యక్షుడు పంచకర్ల రమేష్ బాబు అన్నారు. మంగళవారం పెందుర్తి మండలం ఎస్ఆర్ పురం గ్రామంలో ఓటు హక్కు పై అవగాహన కల్పించేందుకు భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా పంచకర్ల రమేష్ బాబు మీడియాతో మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా అవగాహన కల్పించేందుకు ర్యాలీ చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. నాలుగున్నర సంవత్సరాలుగా వైసిపి ప్రభుత్వం వల్ల రాష్ట్రం దోపిడికి గురైందని.. రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు పైన ఉందని వెల్లడించారు .ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన నేతలు తదితరులు పాల్గొన్నారు

## ఏవోబిలో భారీ డంపును స్వాధీనం చేసుకున్న పోలీసులు

**విశాఖపట్నం** ఏఓబి లోని మల్కనగిరి జిల్లాలోని కలిమెల పోలీసుస్టేషన్ పరిధి కూర్మానూర్ పంచాయతీ పరిధిలోని అడవిలో డంప్ లభ్యమయింది. మావోయిస్టుల కోసం డివిఎఫ్ మరియు ఎస్ఓజి పోలీసులు సంయుక్త గాలింపులో డంప్ లభ్యమయింది. ఈ డంప్ లో 17 మందు పాతరలు ఉన్నాయి. వీటిలో టిఫిన్ బాంబ్లు 15 కేజీల ఐఈడీ, మూడు కిలోల ఐఈడీ టిఫిన్ బాంబులు 2, ఎనిమిది కిలోల ఐఈడీ టిఫిన్ బాంబు 1, ఆరు కిలోల ఐఈడీ టిఫిన్ బాంబు 1 ఉన్నాయి. జిలెటిన్ స్టిక్స్ కట్టలు, డిటోనేటర్, చిన్న గ్యాస్ సిలెండర్, ఎలక్ట్రికల్ వైర్ 40 మీటర్లు, నాటు తుపాకీ, తుపాకీ గండ్లు ఉన్నాయి. ఈ డంప్ దాదాపు 10 సంవత్సరాల క్రితం నుంచే ఉంటుం దని పోలీసులు భావిస్తున్నారు. డంప్ స్వాధీనం చేసుకున్న జవాన్లను మల్కన్గిరి ఎస్పీ నితీష్ వాద్వానీ అభినం దించారు.

## స్టీల్ ప్లాంట్ దగ్గర ఉద్రిక్తత

**విశాఖ** గాజువాక స్టీల్ ప్లాంట్ అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ ముట్టడికి ఈరోజు కార్మిక సంఘాలు ఐక్యతా కార్యాచరణ పేరిట పిలుపునిచ్చాయి ఈ సందర్భంగా అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ వద్దకు చేరుకున్న వేలాది కార్మికులు మరియు కార్మిక సంఘాల నాయకులు కార్మికులను విధులలోకి వెళ్లకుండా అడ్డుకున్నారు ఆపై ఎడ్మినిస్ట్రేషన్ గేటు వద్ద పెద్ద ఎత్తున జిందాల్ గో బ్యాక్ అంటూ ఒప్పందాన్ని రద్దు చేయాలంటూ చీకటి ఒప్పందాన్ని జిందాల్తో చేసుకున్న ఒప్పంద పత్రాలను బహిర్గతం చేయాలని లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమించి ప్రతి ఒక్క కార్మికుడు అడ్మినిస్ట్రేషన్ ముట్టడికి తమ సర్వశక్తులు వడ్డీ పోరాటానికి సిద్ధంగా ఉన్నారని జిందాల్తో చేసుకున్న చీకటి ఒప్పందం వెంటనే కార్మిక సంఘాలకు బహిర్గతం చేయకుంటే అడ్మినిస్ట్రేషన్ ముట్టడిస్తామంటూ కార్మిక సంఘాల నాయకులు వేలాది కార్మికులు తమ నిరసన వ్యక్తం చేశారు

## కోరుట్ల బీజేపీ పట్టణ అధ్యక్షులుగా బింగి వెంకటేష్

**- జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు ఉత్తర్వులు జారీ**



**కోరుట్ల** బీజేపీ కోరుట్ల పట్టణ అధ్యక్షులుగా బింగి వెంకటేష్ ను నియమిస్తూ జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.. ఈరోజు నుండి ఈ ఉత్తర్వులుఅమల్లోకి వస్తుందని ఆయన తెలిపారు.. ఈ సందర్భంగా నూతన నియామకం అయిన అధ్యక్షుడు బింగి వెంకటేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బీజేపీ కోరుట్ల పట్టణ అధ్యక్షులుగా నియమించడానికి సహకరించిన నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్, బీజేపీ జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు, నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ కుమార్, జంగిలి సునీత –వెంకట్, సీనియర్ నాయకులు డాక్టర్ రఘుతదితరులకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.. కోరుట్ల పట్టణంలో సీనియర్, తోటి నాయకులు అని తేడా లేకుండా అందరిని కలుపుకొని పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను విజయవంతం చేస్తానన్నారు ..రాబోయే పార్లమెంట్, మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ పార్టీ జెండా ఎగర వేయడమే ధ్యేయంగా పార్టీ బలోపేతం చేస్తానన్నారు .కార్యకర్తలకు బూత్ అధ్యక్షులకు ఎల్లవేళలా అండగా ఉండి వారి ఎదుగుదలకు కృషి చేస్తానని దైవ సాక్షిగా ప్రమాణం చేస్తున్నట్లు ఆయన తెలిపారు..

## రోజాకు జగన్ క్రికెట్ క్లాసులు

**గుంటూరు :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్‌కే రోజాకు ఉన్న క్రేజ్ అందరికీ తెలిసిందే. సినిమా రంగంలోనూ, వైసీపీ నేతగా సంచలన వ్యాఖ్యలతో ఎప్పుడు వార్తల్లో నిలుస్తుంటారు. తాజాగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యువతను, ముఖ్యంగా క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సరికొత్త కార్యక్రమంతో ముందుకు వచ్చింది. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నిర్ణయం మేరకు గతంలో ఎప్పుడూ లేని విధంగా రాష్ట్రవ్యాప్తంగా ఆటలపండుగ నిర్వహిస్తోంది స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్.ఈ క్రమంలోనే ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను ప్రారంభించారు. గుంటూరు జిల్లా నల్లపాడులోని లయోల కాలేజీలో ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆసక్తికర సన్నివేశాలు చోటు చేసుకున్నాయి. సీఎం వైఎస్ జగన్ ఉత్సాహంగా క్రికెట్ ఆడారు. అక్కడే ఉన్న మంత్రి రోజాను సైతం క్రికెట్ ఆడాలంటూ ప్రోత్సహించారు.

క్రికెట్ ఆడేందుకు అఇష్టత చూపుతున్న రోజాకు సీఎం జగన్ బ్యాటింగ్ నేర్పించారు. బ్యాటింగ్ చేయడానికి జంకుతున్న రోజాను ప్రోత్సహించారు. బ్యాట్ ఎలా పట్టుకోవాలి? గ్రిప్ పొజిషన్ ఎలా ఉండాలి? స్టాన్స్ ఎలా ఉండాలి? అనే అంశాలను వివరించారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియా వేదికగా వైరల్ అవుతున్నాయి.ఇదిలావుంటే, నగరి టికెట్‌పై మంత్రి రోజా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆర్కే వైసీపీకి దూరం కాలేదన్నారు. ఆయన గత ఎన్నికల్లోనే పోటీకి దూరంగా ఉంటానని చెప్పారన్నారు రోజా. సామాజిక కోణంలోనే మార్పులు చేర్పులు జరుగుతున్నాయన్న రోజా.. తనకు నగరి టికెట్ ఇవ్వకున్నా మనస్ఫూర్తిగా వదులుకుంటానని స్పష్టం చేశారు. అయితే తనకు టిక్కెట్ నిరాకరిస్తారని అనుకోవడం లేదన్నారు. జగన్ పాలనపై రాష్ట్రంలో ఎవరూ అసంతృప్తిగా లేరన్నారు.

## పూర్ణ-పర్లి ప్యాసింజర్ రైలులో

# పెద్ద ఎత్తున చెలరేగిన మంటలు

**- లగేజ్ కమ్ గ్వార్ వ్యాన్ కోచ్‌లో లగేజ్, ఫర్నీచర్ పూర్తిగా దగ్ధం**



**నాందేడ్ :** ప్యాసింజర్ రైలులో ఒక్కసారిగా అగ్ని కీలలు ఎగిసిపడ్డాయి. లగేజ్ కమ్ గ్వార్ వ్యాన్ కోచ్‌లో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. అగ్నిమాపక సిబ్బంది ఘటనా ప్రాంతానికి చేరుకునే లోపే బోగీలోని లగేజ్, ఫర్నీచర్ పూర్తిగా కాలిపోయాయి. అనంతరం దాదాపు అరగంటపాటు శ్రమించి ఫైర్ ఫైటర్స్ మంటలను ఆర్పేశారు. మహారాష్ట్రలోని నాందేడ్ రైల్వే స్టేషన్‌లో పూర్ణ-పర్లి ప్యాసింజర్ రైలులో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. స్టేషన్ సిబ్బంది ద్వారా సమాచారం అందిన వెంటనే రైల్వే అధికారులు, రెస్క్యూ టీమ్స్ ఘటనా ప్రాంతానికి చేరుకున్నాయి. అగ్నిమాపక సిబ్బంది ఫైరింజన్‌ల సాయంతో మంటలను ఆర్పేశారు. అయితే ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని, ఘటనపై దర్యాప్తు జరుపుతున్నామని రైల్వే అధికారులు తెలిపారు.

## ఈ ఏడాది 100 పాకిస్తాన్

# డ్రోన్లను ధ్వంసం..

**- బీఎస్ఎఫ్ ఉన్నతాధికారుల వెల్లడి**



**న్యూఢిల్లీ :** భారత్ పాకిస్తాన్ సరిహద్దుల్లో పాక్‌కు చెందిన డ్రోన్లను సమర్థవంతంగా నిరోధించగలిగామని బీఎస్ఎఫ్ ఉన్నతాధికారులు వెల్లడించారు. ఈ ఏడాది 100 పాకిస్తాన్ డ్రోన్లను ధ్వంసం చేసినట్లు పేర్కొన్నారు. ఈ డ్రోన్ల ద్వారా మాదక ద్రవ్యాలు, ఆయుధాలు, మందుగుండు సామగ్రిని భారత భూభాగంలోకి అక్రమంగా రవాణా చేయడానికి ప్రయత్నించినట్లు తెలిపారు. భారత భూభాగంలోకి మాదకద్రవ్యాల తరలింపును అరికట్టే ప్రయత్నంలో భాగంగా త్రిముఖ వ్యూహాన్ని రూపొందించామన్నారు.డ్రోన్ల ద్వారా డ్రగ్స్, ఆయుధాలను సులభంగా తరలించొచ్చన్న ఉద్దేశంతోనే స్మగ్లర్లు వీటిని ఎంచుకున్నారని బీఎస్ఎఫ్ ఉన్నతాధికారులు పేర్కొన్నారు. కానీ వాటిని విజయవంతంగా ధ్వంసం చేసినట్లు చెప్పారు.పాకిస్థాన్ డ్రోన్ భారత గగనతలంలోకి సోమవారం ప్రవేశించే ప్రయత్నం చేయడంతో.. బీఎస్ఎఫ్ దళాలు రంగంలోకి దిగాయి. అమృత్‌సర్‌లోని రానియన్ గ్రామం వద్ద ఆ డ్రోన్‌ను ధ్వంసం చేశారు. ఆ డ్రోన్ ద్వారా పంపిన 434 గ్రాముల హెరాయిన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. డ్రోన్ ద్వారా డ్రగ్స్ స్మగ్లింగ్ చేస్తున్నారని భారత భద్రతా బలగాలకు పక్కా సమాచారం అందడంతో ఆపరేషన్ చేపట్టి, దాన్ని ధ్వంసం చేశారు.

# లక్షకు కోటీస్తాం..

**అదిలాబాద్** లక్ష రూపాయలను కోటి రూపాయలుగా మారుస్తామంటు బురిడీ కొట్టిస్తు ఘరానా మోసానికి పాల్పడుతున్న ముఠాను ను ఇచ్చోడ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. స్వెటర్ లు, చీరలు అమ్మేముసుగులో జిల్లాలో కొన్ని చోట్ల గమధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ముఠా మకాం వేసింది. అమాయకులే లక్ష్యంగా గ్రామాలలో జల్లెడ పట్టింది. సిరికొండ మండలం రాజంపేట్ గ్రామానికి చెందిన ఓ ఆదివాసివ్యక్తికి లక్షలలో ఉన్న డబ్బులను రెట్టింపు చేసి కోట్లలో మారుస్తామని నమ్మబలికింది. బాధితుడు గంపెడాశలతో నిందితులకు 3 లక్షల రూపాయల నగదును ముట్టజెప్పాడు. బాధితుడి 3 లక్షలరూపాయల నగదును తీసుకునినిందితులు ఉడాయించారు. రోజులు గడుస్తున్న డబ్బులు తీసుకున్న వ్యక్తులు తిరిగి రాకపోవడంతో బాధితుడు పోలిసులను సంప్రదించాడు. కేసు నమోదు చేసుకుని
నిందితుల కోసం బృందాలుగా అన్వేషంచి నిందితులను పోలీసులు పట్టుకున్నారు. అత్యాశతో ఎవరినైనా నమ్మి నష్టపోవద్దని పోలిసులు సూచించారు. ..

## పిఠాపురం నియోజకవర్గంలో

# మారుతున్న సమీకరణాలు

**పిఠాపురం** సిట్టింగ్ ఎమ్మెల్యే పెండెం దొరబాబు జనసేన పార్టీలోకి వెళ్తున్నాడని ప్రచారాలు అది నిజం కాదంటున్న దొరబాబు కాపీ రైట్స్ కోసమే మీడియా వాళ్ళు తప్పుదారి పట్టిస్తున్నారని దొరబాబు కౌంటర్ ఇచ్చారు.కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం ప్రస్తుతం ఎమ్మెల్యే పెండెం దొరబాబు జనసేన పార్టీలోకి వెళ్తున్నట్టు ప్రచారం ముమ్మరంగాగా అవుతున్నాయి అయితే ఇటీవల వచ్చిన మాధ్యమాల కథనాలు అవాస్తవాలని నేను హైదరాబాదు పెళ్లికి వెళ్లానని తప్పనిసరిగా వెళ్ళవలసి వచ్చిందని అన్నారు నేను ఏ పార్టీలో చేరడం లేదని మీడియా ముఖ్యంగా తెలియజేశారు

## శ్రీశైలం మల్లన్న ఆలయంలో

# కొనసాగుతున్న భక్తుల రద్దీ

**- దర్శనానికి 5 గంటలు సమయం**

**శ్రీశైలం** శ్రీశైలం శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామి అమ్మవారి ఆలయంలో భక్తుల రద్దీ రెండోవరోజు కొనసాగుతోంది. వరుసగా సెలవులు రావడంతో భక్తుల రద్దీతో క్షేత్రమంత భక్తజనం సందోహం నెలకొంది.

భక్తులు వేకువజామున నుండే పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి శ్రీస్వామి అమ్మవార్ల దర్శనార్థమై క్యూలైన్స్ లో దర్శన కంపార్టుమెంట్లలో బారులు తీరారు. శ్రీ స్వామి అమ్మవారి దర్శనానికి సుమారు 5 గంటల సమయం పడుతుంది. భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ క్యూలైన్లలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా శ్రీస్వామి అమ్మవార్లను దర్శించుకునేలా ఆలయ ఈవో పెద్దిరాజు ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దర్శనార్థమై క్యూలైన్లు,కంపార్ట్మెంట్లలో ఉన్న భక్తులకు ఎప్పటికప్పుడు అల్పాహారం,పాలు,మంచినీరు అందిస్తున్నారు. ఇప్పటికే వరుసగా సెలవులు రావడంతో సామూహిక అభిషేకాలు,గర్భాలయం అభిషేకాలు రద్దు చేశారు. రేపటికి క్షేత్రంలో భక్తుల రద్దీ తగ్గే అవకాశం ఉందని ఆలయ ఈవో పెద్దిరాజు,అధికారులు భావిస్తున్నారు.....

# అయోధ్య రామమందిరం పనులు

**భైంసా** పూర్తి కావస్తున్న తరుణంలో వచ్చే ఏడాది జనవరిలో రామ విగ్రహ ప్రతిష్ట జరగనుంది. ఈ సందర్భంగా ఇప్పటికే గ్రామగ్రామాన మందిరానికి సంబంధించిన అక్షింతల ఊరేగింపు జరుగుతుంది. మంగళవారం భైంసా పట్టణంలోని శివాజీ చౌక్ నుండి ప్రధాన రహదారి గుండా ఆర్ఎస్ఎస్, విశ్వహిందు పరిషత్, హిందూ సంఘాలు, రామభక్తులు, యువకులు పెద్ద ఎత్తున హాజరై సంస్కృతిక, భజన కార్యక్రమాలు, మహిళల హారతులతో ఊరేగింపు ర్యాలీగా వెళ్తూ, ఓల్డ్ సిల్వర్ మర్చంట్ సమీపంలోగల వెంకటేశ్వర స్వామి దేవాలయం చేరుకుని పూజలు చేశారు.ఈ ప్రత్యేక పూజలకి స్థానిక ఎమ్మెల్యే రామారావు పటేల్ పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించి మాట్లాడారు. యావత్ హిందూ సమాజం కలలు కన్నా రాముని గుడి నిర్మాణం పూర్తి అయిందని, వచ్చే జనవరి 22 న అయోధ్యలో శ్రీరాముని స్థాపనని హిందుపండగలైన దీపావళి, ఉగాది, దసరాలా జరుపుకోవాలని, పిల్లలకు మన వేదాలు, మహాభారతం, రామాయణం ఇతిహాసాలు నేర్పి శ్రీరామునిలా ఆదర్శ వంతులుగా తీర్చిదిద్దాలని అన్నారు. అనంతరం వాడవాడలా అక్షింతలను పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టారు.

# యువతిని సజీవదహనం చేసిన మాజీ ప్రియుడు

**ఛెన్నై :** చెన్నై సిరుసేరి సమీపం పొన్మార్ ప్రాంతంలో ఓ యువతిని గుర్తుతెలియని వ్యక్తి కాళ్లు, చేతులు కట్టేసి సజీవదహనం చేశారు. సమాచారం అందుకున్న తాళంపూర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని యువతి మృతదేహాన్ని పోస్టుమార్టానికి ఆసుపత్రికి తరలించారు. పోలీసుల దర్యాప్తులో మృతురాలు చెన్నై పెరుంగుడిలోని ఓ ఐటీ కంపెనీలో సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తున్న నందిని గా వెల్లడించారు. నిందితుడు మృతురాలి మాజీ ప్రియుడు వెట్రి మణిమారన్‌గా తెలిసింది. దీంతో పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకొని దర్యాప్తు ప్రారంభించారు.మదురైలోని హైస్కూల్ నుంచి నిందితుడు వెట్రిమారన్‌తో స్నేహంగా ఉండేవారు. వెట్రిమారన్ తిరువళ్లూరు జిల్లా మప్పేడులో నివాసం ఉంటుండగా, నందిని కన్నగి నగర్‌లోని అత్త ఇంట్లో ఉంటూ నుంగంబాక్కంలోని ఓ ప్రైవేట్ ఐటీ కంపెనీలో పనిచేస్తోంది. 2019లో వెట్రిమారన్ కుటుంబం అతనితో సంబంధాలు తెంచుకుని ఇంటి నుంచి బయటకు పంపించి వేశారు. కొన్నాళ్ల క్రితం బెంగళూరు వెళ్లి అక్కడ ఉద్యోగం చేయడం ప్రారంభించాడు. డబ్బు ఆదా చేసిన తర్వాత, లింగ మార్పిడి ఆపరేషన్ కోసం చెన్నైకి వచ్చాడు. వెట్రి మణిమారన్ ట్రాన్స్‌జెండర్ అని తెలుసుకున్న నందిని రాహుల్ అనే యువకుడిని ప్రేమించడం మొదలు పెట్టింది. రాహుల్‌ను వెట్రి మణిమారన్ కూడా ప్రేమిస్తున్నట్లు నందినికి తెలియడంతో అతన్ని మందలించింది. దీంతో ఆమెపై కోపం పెంచుకున్న మాజీ ప్రియుడు ఈ విషయమై గత 7 నెలలుగా ఆమెతో గొడవపడుతున్నాడు. ఈ క్రమంలో నిందినిని హతమార్చేందుకు వెట్రి మణిమారన్ ప్లాన్ చేశాడు. నందిని పుట్టినరోజు కావడంతో వెట్రిమారన్ నందినిని సంప్రదించి గొడవ వద్దని, పుట్టినరోజు కోసం సర్ ప్రైజ్ ప్లాన్ చేశానని, తాను చెప్పిన ప్రదేశానికి రావాలని కోరాడు. వీరిద్దరూ కలిసి సమీపంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లారు. సాయంత్రం 7.15 గంటల సమయంలో అతను ఆమెను పొన్మార్ రోడ్ సమీపంలోని ఖాళీ ప్లాట్‌కి తీసుకెళ్లాడు. బహుమతిని అందజేస్తాననే నెపంతో అతను ఆమె కళ్లకు గంతలు కట్టాడు. అనంతరం ఆమె చేతులు, కాళ్ళను గొలుసులతో కట్టేసి తాళాలతో బంధించాడు. ఆమె చేతి మణికట్టు, చీలమండలను కోసి, ఆపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. అనంతరం నిందితుడు అక్కడి నుంచి వెళ్లిపోయాడు.ఆమె అరుపులు విన్న బాటసారులు సంఘటనా స్థలానికి చేరుకుని చూడగా తీవ్ర గాయాలై నేలపై పడి ఉంది. అంబులెన్స్‌కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించారు. నందిని వారికి రాహుల్ ఫోన్ నంబర్ ఇవ్వగలిగింది. దానికి డయల్ చేసి వెట్రిమారన్ తనను చంపేందుకు యత్నించాడని తెల్పింది. అతను సంఘటనా స్థలానికి వచ్చి ఆమెను ఆసుపత్రికి తీసుకెళ్లడానికి పోలీసులకు సహాయం చేశాడు. తీవ్ర గాయాలపాలైన నందిని ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. పోలీసుల నుంచి సమాచారం అందుకున్న నందిని తొలత వెట్రిమారన్‌కు కాల్ చేశారు. కుటుంబ సభ్యులు కాకుండా నందిని చనువుగా ఉండేది వెట్రిమారన్‌తోనే అయితే వెట్రిమారన్ వారి ఫోన్ కాల్స్ కట్ చేయడం ప్రారంభించాడు. ఆ తర్వాత నందిని చనిపోయిందని ఓ పోలీసు తెలిపాడు. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడు వెట్రిమారన్‌ను అరెస్ట్ చేశారు. దర్యాప్తులో నిందితుడు నేరం అంగీకరించాడు.

# మోడీ పనితీరుపై ఫుల్ హ్యాపీ

**న్యూఢిల్లీ :** రాజకీయ నాయకులకు వచ్చే ఏడాది చాలా కీలకం. పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలతో పాటు లోక్ సభ స్థానాలకు పోలింగ్ నిర్వహించనున్నారు. ఇటీవల సెమీఫైనల్‌గా భావించిన 5 రాష్ట్రాల ఎన్నికల్లో కీలక రాష్ట్రాలైన మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లలో బీజేపీ విజయం సాధించింది. దాంతో ఫైనల్ గా భావించే 2024 సార్వత్రిక ఎన్నికల పై బీజేపీ, కాంగ్రెస్ లతో పాటు పలు పార్టీలు ఫోకస్ చేస్తున్నాయి. నరేంద్రమోదీ నేతృత్వంలోని అధికార పక్షం ఎన్డీఏ మరోసారి అధికారం చేపట్టి.. హ్యాట్రిక్ కొడుతుందా, దాదాపు 10 ఏళ్ల నరేంద్ర మోదీ పాలనపై ప్రజాభిప్రాయాన్ని ఏబీపీ సీ ఓటర్ సేకరించింది. సర్వేలో పాల్గొన్న వారిలో 47 శాతం మంది ప్రధాని మోదీ పనితీరుపై చాలా సంతృప్తిగా ఉన్నారు. మోదీ పాలనపై 30 శాతం మంది అంత సంతృప్తిగా లేరని.. మరో 21 శాతం మంది అయితే ఏవిధంగానూ మోదీ పాలనతో సంతృప్తిగా లేమని చెప్పారు. 2 శాతం మంది ప్రధాని పాలనపై ఏ అభిప్రాయం లేదన్నారు. అరవింద్ కేజ్రీవాల్ కు చెందిన ఆమ్ ఆద్మీ పార్టీ అధికారంలో ఉన్న పంజాబ్‌లో 39 శాతం మంది ప్రజలు ప్రధాని మోదీ పని పట్ల చాలా సంతృప్తిగా ఉన్నారు. 26 శాతం మంది తక్కువ సంతృప్తిగా ఉన్నారని, 25 శాతం మంది సంతృప్తిగా లేరని చెప్పారు. పశ్చిమ బెంగాల్‌లో 36 శాతం మందికి మోదీ పాలనకు జై కొట్టారు. 37 శాతం మంది పర్లేదని, 34 శాతం మంది పూర్తి అసంతృప్తిగా ఉన్నారు.అత్యధిక పార్లమెంట్ సీట్లున్న యూపీలో 48 శాతం మంది ప్రధాని మోదీ పని పట్ల చాలా సంతృప్తిగా ఉన్నారు. 27 శాతం మంది పర్లేదు అని చెప్పగా.. మిగతా 25 శాతం మంది మోదీ పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు.ఛత్తీస్‌గఢ్‌లో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భూపేష్ బఘేల్ నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ ఓడిపోయింది. బీజేపీ అధికారంలోకి వచ్చింది. ఛత్తీస్‌గఢ్ లో 54 శాతం మంది ప్రజలు ప్రధాని మోదీ పనితీరుపై చాలా సంతృప్తిగా ఉండగా.. 26 శాతం మంది పర్లేదు అన్నారు. మరో 20 శాతం ప్రజలు మోదీపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.బిహార్‌లో నిర్వహించిన సర్వేలో పాల్గొన్న వారిలో 57 శాతం మంది పదేళ్ల మోదీ పాలనకు జై కొట్టారు. 22 శాతం మంది పర్వాలేదని చెప్పగా.. మిగతా 20 శాతం మంది మోదీ పని పట్ల తీవ్ర అసంతృప్తితో ఉన్నారు.ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కర్ణాటక, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గెలుపొంది అధికారం చేపట్టింది. కానీ కర్ణాటకలో 56 శాతం మంది ప్రజలు ప్రధాని నరేంద్ర మోదీ పని పట్ల చాలా సంతృప్తిగా ఉన్నట్లు సర్వేలో తెలిపారు. 25 శాతం మంది ప్రజలు అసంతృప్తి వెల్లగక్కగా, మిగతా 19 శాతం మంది మోదీ పాలన పరవాలేదన్నారు. సర్వేలో పాల్గొన్న వారిలో 42 శాతం తెలంగాణ ప్రజలు ప్రధాని మోదీ పనితీరుపై సంతృప్తిగా ఉన్నారు. మరో 32 శాతం మంది అంచనాలు అందుకోలేకపోయారని చెప్పగా, మిగతా 21 శాతం మంది పదేళ్ల మోదీ పాలనపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాజస్థాన్, మధ్యప్రదేశ్ లలో బీజేపీ విజయం సాధించడం తెలిసిందే. రాజస్థాన్‌లో 56 శాతం మంది ప్రధానిగా మోదీ పాలన బాగుందన్నారు. 25 శాతం మంది మోదీ నిర్ణయాలు పరవాలేవని చెప్పగా.. మిగతా 19 శాతం మంది అసంతృప్తిగా ఉన్నారు. సర్వేలో పాల్గొన్న వారిలో మధ్యప్రదేశ్‌లో 55 శాతం మంది ప్రధాని మోదీ నిర్ణయాలు, పనితీరును ప్రశంసించారు. 26 శాతం మంది ప్రధాని మోదీ పాలన పరవాలేదని చెప్పగా, మిగతా 19 శాతం మంది పూర్తి అసంతృప్తిగా ఉన్నట్లు సర్వేలో తేలిందిమహారాష్ట్రలో సీ ఓటర్ సర్వేలో పాల్గొన్న వారిలో 44 శాతం మంది ప్రధానిగా నరేంద్ర మోదీ పని పట్ల చాలా సంతృప్తిగా ఉన్నారు. 30 శాతం మంది పరవాలేదని అభిప్రాయపడగా.. మిగతా 25 శాతం మంది మోదీ పాలన బాగోలేదన్నారు.

# భారీగా డ్రగ్స్...

**హైదరాబాద్ :** కొత్త సంవత్సర వేడుకలకు మరో వారం రోజుల సమయం మాత్రమే ఉండడంతో నగరంలోకి భారీగా మాదకద్రవ్యాల రాక మొదలైంది. తాజాగా డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) అధికారులు తెలంగాణలో భారీగా మత్తుపదార్థాలు పట్టుకున్నారు. రాష్ట్రంలో జోరుగా ఆల్ప్రా జోలం అనే డ్రగ్ విక్రయాలు జరుగుతున్నాయని తెలిసి నిఘా పెట్టారు. పరమేశ్వర కెమికల్స్ ఎండీ కిరణ్ కుమార్, లింగయ్య గౌడ్ అనే వ్యక్తుల నుంచి 70 కేజీల మత్తు పదార్థం స్వాధీనం చేసుకున్నారు. ఈ డ్రగ్స్ ముఠాలో గచ్చి బౌలికి చెందిన నరసింహ కీలక సూత్రధారిగా ఉన్నట్లు గుర్తించారు. ఢిల్లీ నుండి 34 కేజీల మత్తు పదార్థాలను నరసింహ తీసుకొచ్చినట్లుగా గుర్తించారు. ఆల్ప్రా జోలం డ్రగ్ ను పలు ఫ్యాక్టరీల్లో తయారు చేస్తున్నట్లు గుర్తించారు. గత 25 ఏళ్లుగా డ్రగ్స్ ట్రాన్స్ పోర్ట్ లో నరసింహ గౌడ్ పని చేస్తున్నారు. ఆ పరిచయాలతోనే ఢిల్లీ నుంచి మెట్రో కొరియర్ సర్వీస్ లో మత్తు పదార్థాలు తరలించినట్లుగా పోలీసులు గుర్తించారు. వీటి కోసం హవాలా మార్గాన్ని ఎంచుకున్నారు.దీంతో తెలంగాణలో ఆల్ప్రా జోలం డ్రగ్ విక్రయాలపై ఇప్పటిదాకా మొత్తం 66 కేసులు నమోదు నమోదయ్యాయని పోలీసులు వెల్లడించారు. ఈ ఆల్ప్రా జోలం డ్రగ్ ఒక్కో గ్రాము 10 వేలకు అమ్మకాలు చేస్తున్నట్లుగా డ్రగ్స్ ముఠా చెప్పినట్లు పోలీసులు తెలిపారు. ఇప్పటిదాకా రూ.3.14 కోట్లు విలువైన ఆల్ప్రా జోలంను ఆఖీఏ అధికారులు సీజ్ చేశారు.

# స్వీట్ దుకాణం, అయిదు బంకుల్లో చోరీ

**నంద్యాల** నంద్యాల లో ఇటీవల దొంగతనాలు అధికం అవుతున్నాయి.తాజాగా రెండురోజుల క్రితం నూనె పల్లె శివాలయం సమీపంలో ఒక స్వీట్ దుకాణంలో దొంగలు దుకాణం తాళాలు పగల గొట్టి లోపల ఉన్న స్వీట్స్ ను ఎత్తుకొని పోయారు.క్రిస్మస్ పండుగ కు వ్యాపారం బాగా జరుగుతుందని దాదాపు 40 వేలు విలువచేసే స్వీట్స్ ను తయారుచేసుకొని సిద్ధం చేసుకున్నారు.దొంగలు ఎత్తుకొని పోవడంతో భాదితులు కన్నీటి పర్యంతం అవుతున్నారు.ఇదే కాకుండా సమీపంలోని బంకు ల్లో గ్యాస్ సిలిండర్లు,సిగరెట్స్,పొయ్యి లు తీసుకొని పోయారని భాదితులు పేర్కొంటున్నారు.

# రెండు బైకులు ఢీ..

**- ఇద్దరు వ్యక్తుల పరిస్థితి విషమం - మరొకరికి గాయాలు**

**కాకినాడ** కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం జే కొత్తూరు గ్రామ శివారు దుర్గమ్మ తల్లి ఆలయ సమీపంలో రెండు బైకులు ఢీకొన్నాయి. మంగళవారం ఉదయం జరిగిన ఈ ఘటనలో బైక్ పై ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలైయాయి. వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఘటనలో మరొకరికి గాయాలు అయ్యాయి. స్థానికులు పోలీసులకు సమాచారం అందజేశారు

## మైనారిటీలకు పెద్దపీట వేస్తున్న

# ఏకైక నాయకుడు సీఎం జగనన్న...

**- ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి..**

'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం 35 వార్డు దేనియలపురం లో వేడుకగా కొనసాగింది. ఓఎం శిల్పా రవి రెడ్డి రాకతో వార్డు లో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. సంక్షేమ, అభివృద్ధి పథకాలను పారదర్శకంగా సంతృప్త స్థాయిలో తమ గడప వద్దకే చేరవేస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రజానీకం నిండు మనసుతో ఆశీర్వదిస్తోంది. పింఛన్ల నుంచి ఫీజుల దాకా.. ఇళ్ల పట్టాల నుంచి అమ్మ ఒడి వరకు దాదాపు 99 శాతం హామీలను నెరవేర్చి ప్రజల చెంతకు చేరుకోవడంపై హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.లబ్ధిదారులకు సీఎం రాసిన లేఖలను ఎమ్మెల్యే శిల్పారవి రెడ్డి కౌన్సిలర్ బాసిద్ ప్రతి ఇంటికి వెళ్లి లబ్ధిదారులకు అందజేశారు సమస్యలను తెలుసుకుంటూ అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తుండటంతో మంచి స్పందన లభిస్తోంది. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో కష్టాలు తీరిన ఆనందం ప్రజల్లో కనిపిస్తోందన్నారు.ఈ సందర్భంగా నంద్యాల శాసనసభ్యులు శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 35 వార్డు దేనియలపురం లో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని గత ప్రభుత్వాలతో పోల్చుకుంటే వైయస్సార్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్య వైద్యానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని అదేవిధంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమానికి ఇంటింటా విశేష ఆదరణ లభిస్తుందని ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, లబ్ధిదారులకు సంబంధించిన బుక్‌లెట్స్ ను ప్రజలకు అందించడం జరిగిందని తెలుగుదేశం నాయకులు నాలుగున్నర సంవత్సరాలు కనపడకుండా ప్రజల కష్టాలు పట్టించుకోకుండా ఎలక్షన్లు రావడంతో ఓట్ల కోసం ప్రజల వద్దకు వచ్చి మళ్లీ తప్పుడు ప్రచారాలు మొదలు పెట్టారని ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసినా తెలుగుదేశం నాయకులను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని వచ్చే ఎన్నికలలో రాష్ట్రంలో మరియు నంద్యాలలో వైఎస్ఆర్ జెండా ఎగరడం తథ్యం అన్నారు..ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మాభున్నిస, నంద్యాల రెండో పట్టణ అధ్యక్షులు పున్న శేషయ్య మున్సిపల్ వైస్ చైర్మన్ పామ్ షావలి, వార్డు వైసిపి నాయకులు పైలట్, పెద్ద మౌలాలి, ఆదిల్ హుస్సేన్ , అతఉల్లా ఖాన్, ఫరతుల్లా, ఆటో నగర్ జాకీర్, చింపింగ్ బ్రదర్స్ ,ఇమ్రాన్, రహిల్,మబష,చంద్, ఆటో బాషా, కౌన్సిలర్స్ కృష్ణమోహన్ మేసా చంద్రశేఖర్, శాదిక్ మజీద్, కోఆప్షన్ సభ్యులు సలం, వైసిపి నాయకులు రహంతుల్లా, లక్ష్మీనారాయణ, కిరణ్ కుమార్, జలీల్ ,గోరే, మరియు రెవిన్యూ అధికారులు మున్సిపల్ సిబ్బంది వార్డు వాలంటీర్లు పాల్గొన్నారు.

## ప్రజా పాలన పకడ్బందీగా

# నిర్వహించడానికి అధికారుల నియామకం

**జిల్లా కలెక్టర్ షేక్ యాస్మీన్ బాషా**



**జగిత్యాల** జగిత్యాల జిల్లాలో ప్రజా పాలన పకడ్బందీగా నిర్వహించడానికి జిల్లా, నియోజక వర్గం, మండల స్థాయిలో ప్రత్యేక అధికారులను నియామించడం జరిగిందని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మీన్ బాషా తెలిపారు. ప్రజా పాలన జిల్లా వ్యాప్తంగా నిర్వహించడానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర ను నియమించామని తెలిపారు. అలాగే కోరుట్ల నియోజక వర్గానికి కోరుట్ల ఆర్డీఓ ఎస్.రాజేశ్వర్, జగిత్యాల నియోజక వర్గానికి జగిత్యాల ఆర్డీఓ కే.నరసింహ మూర్తి, ధర్మపురి నియోజక వర్గానికి ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కే. లక్ష్మి నారాయణ, చొప్పదండి నియోజక వర్గం నకు జీ.శ్రీనివాస్ రావు, వేములవాడ నియోజక వర్గానికి మెట్ పల్లి ఆర్డీఓ డి.మధు లను ప్రత్యేక అధికారులుగా నియమించామని తెలిపారు. అదే విధంగా జిల్లా లోని 18 మండలాలకు ఆయా తహశీల్దార్,మండల అభివృద్ధి అధికారులతో పాటు ప్రత్యేక అధికారులను నియమించామని పేర్కొన్నారు. బీర్పూర్ మండలానికి సి.సుధీర్,ఏడీఏ, బుగ్గారం మండలానికి డి. ప్రకాష్ జిల్లా మార్కెటింగ్ అధికారి, ధర్మపురి మండలానికి ఎండీ అబ్దుల్ రెహమాన్ జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీర్, గొల్లపల్లి మండలానికి ఎల్.సాయిబాబా డీబీసీడీవో, ఇబ్రహీం మండలానికి రఘువరన్, డిప్యూటీ సీఈఓ, జగిత్యాల గ్రామీణ మండలానికి అఫ్జల్ హుస్సేన్ ఖాన్ ఇరిగేషన్ ఈఈ, జగిత్యాల అర్బన్ మండలానికి కే.రాజ్ కుమార్ డీఎస్సీడీవో, కథలాపూర్ మండలానికి బి.వెంకటేశ్వర రావు జిల్లా అటవీ అధికారి, కొడిమ్యాల్ మండలానికి జే.ప్రతాప్ సింగ్ డీహెచ్ ఎస్వో , కోరుట్ల మండలానికి ఎం.శ్రీనివాస్ ఈఈ రోడ్లు భవనాలు, మల్లాపూర్ మండలానికి పి.నరేష్ డిఆర్డీవో , మల్యాల మండలానికి పి.సురేష్ జిల్లా వ్యవసాయ అధికారి, మేడిపల్లి, భీమారం మండలాలకు ఎం.సత్యనారాయణ జిల్లా సహకార అధికారి, మెట్ పల్లి మండలానికి భాస్కర్ జిల్లా సంక్షేమ అధికారి, పెగడపల్లి మండలానికి కే. వేంకటేశ్వర రావు డీవిఏహెచ్వో, రాయికల్ మండలానికి జగన్ మోహన్ జిల్లా విద్య శాఖ అధికారి, సారంగాపూర్ మండలానికి మిలింద్ పంచాయతీ రాజ్ డిప్యూటీ ఈఈ, వెల్గటూర్, ఎండపల్లి మండలాలకు బి. నారాయణ జిల్లా ఇంటర్మీడియట్ అధికారి లను నియమించామని తెలిపారు. జిల్లాలోని ఐదు మునిసిపాలిటీ లకు కూడా ప్రత్యేక అధికారులను నియమించామని, జగిత్యాల మునిసిపాలిటీకి బి.నరేష్,ఏడీ డీవిఏహెచ్వో , కోరుట్ల మున్సిపాలిటీకి విజయ్ కుమార్ రాథోడ్ ఏడీ మైనింగ్, మెట్ పల్లి మున్సిపాలిటీకి ఏ. ప్రేమ్ కుమార్ మిషన్ భగీరథ డి.ఈఈ, రాయికల్ మున్సిపాలిటీకి దేవేందర్ రెడ్డి డిఆర్డీవో సహాయ మేనేజర్, ధర్మపురి మునిసిపాలిటికి సీహెచ్. రోహిత్ మిషన్ భగీరథ డిప్యూటీ ఈఈ లను నియమించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

# ట్రాఫిక్ చలాన్లపై భారీ రాయితీ

**హైదరాబాద్, డిసెంబర్ 26** డిస్కౌంట్ పై ట్రాఫిక్ చలాన్ల చెల్లింపులకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం జీవో విడుదల చేసింది. ఈ జీవోలో పేర్కొన్న వివరాల ప్రకారం.. టూవీలర్స్ పై 80 శాతం, త్రీ వీలర్స్ పై 90 శాతం, కార్లపై ఉన్న చలాన్ల విషయంలో 50 శాతం రాయితీ ప్రకటించారు. ఈ మేరకు రవాణా శాఖ కార్యదర్శి జీవో జారీ చేశారు.ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడడం వల్ల పోలీసులు వేసిన చలాన్లు పేరుకుపోయిన వారికి పోలీసులు ఓ సదావకాశాన్ని ఇచ్చిన సంగతి తెలిసిందే. చలాన్ల చెల్లింపు చేస్తే భారీ డిస్కౌంట్ ఉంటుందని పోలీసులు ప్రకటించారు. దీంతో తమ వాహనాలపై పెండింగ్ లో ఉన్న చలాన్లను కట్టేందుకు జనం ఎగబడడంతో ట్రాఫిక్ చలాన్ల సైట్ కాస్త నిలిచిపోయింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నేటి (డిసెంబర్ 26) నుంచి జనవరి 10వ తేదీ వరకు పెండింగ్ చలాన్లను రాయితీతో చెల్లించొచ్చని అవకాశం కల్పించింది. కానీ, వాహనదారులు తొలిరోజే చలాన్లు కట్టడానికి ఎగబడడంతో సైట్ పై ట్రాఫిక్ ఒత్తిడి పెరిగిపోయి క్రాష్ అయింది. దీంతో వాహనదారులు అయోమయానికి గురవుతున్నారు. డిస్కౌంట్ల ద్వారా పెండింగ్ చలాన్ల బకాయిలు క్లియర్ అవుతాయని ప్రభుత్వం భావిస్తోంది. తద్వారా భారీ ఆదాయం సమకూరుతుందని అధికారులు అంచనా వేశారు. అదీకాక వాహనదారులకు జరిమానాల భారం కూడా తగ్గుతుంది. ఈ క్రమంలోనే నేడు ఉదయం నుంచే ట్రాఫిక్ చలాన్లు కట్టేందుకు వాహనదారులు ఈచలాన్ వెబ్ సైట్ ఓపెన్ చేసి.. తమ చలాన్లు క్లియర్ చేసుకొనేందుకు ప్రయత్నించారు. దీంతో ఈ చలాన్ వెబ్‌సైట్ లో వెహికల్ నెంబర్ ఎంటర్ చేసిన తర్వాత డీటెయిల్స్ చూపించడం లేదు. దీంతో వినియోగదారులు పదే పదే రీఫ్రెష్ చేస్తూ అయోమయానికి గురవుతున్నారు. వెంటనే సమస్యను పరిష్కరించాలని ట్రాఫిక్ పోలీసులకు వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.న్యూ ఇయర్ వేళ పోలీసులు వాహనదారులకు ఈ కానుక ఇచ్చినట్లు అయింది. పెండింగ్ ట్రాఫిక్ చలాన్ల చెల్లింపుపై భారీ డిస్కౌంట్ లో భాగంగా బైక్‌లు, స్కూటర్లపై 80 శాతం, ఆటోల చలాన్ల విషయంలో 80 శాతం డిస్కౌంట్ ఇచ్చారు. కార్లు, ట్రక్కులు, ఇతర భారీ వాహనాలపై పెండింగ్ చలాన్ల విషయంలో 50 శాతం రాయితీ కల్పించారు. ఆర్టీసీ డ్రైవర్లకు, తోపుడు బండ్ల వారికి 90 శాతం రాయితీని ప్రకటించారు. ట్రాఫిక్ చలాన్ల చెల్లింపులో రాయితీలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓకే అనడంతో పోలీస్ అధికారులు ఈ ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు ష్టబిబిజూబ://వఇష్టజీశ్రీశ్రీజేని.బిబజూనీశ్రీతిఇవ.ఐనీల.తిని/ జూబీఎశ్రీతిఇలతివలి/ వెబ్‌సైట్‌లో వాహనదారులు ఈ నెల 26 నుంచి జనవరి 10 వరకు ఆన్ లైన్‌లో పెండింగ్ చలాన్లను రాయితీపై చెల్లించవచ్చని అధికారులు వెల్లడించారు

ప్రజాప్రశ్న



# బీజేపీ, బీఆర్ఎస్ కలుస్తాయా.?

అయితే మూడు పార్టీలు విడివిడిగా పోటీ చేస్తే అధికార పార్టీ అడ్వాంటేజ్ కొత్త మోజు అన్నీ కలిసి కాంగ్రెస్ కు లాభిస్తుంది. అందుకే బీఆర్ఎస్, బీజేపీ కలయికపై చర్చ ప్రారంభమయింది.

### గతంలో ఎన్డీఏలో చేరేందుకు బీఆర్ఎస్ ప్రయత్నం

ఇప్పుడు బీజేపీని బీఆర్ఎస్ ఏమీ అనడం లేదు. గతంలో అయోధ్య రామమందిరంపై కూడా విమర్శలు చేసిన బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు పొగుడుతున్నారు. కవిత మరింత ముందుకు వెళ్లి కాంగ్రెస్ పార్టీని హిందూత్వ వ్యతిరేక శక్తిగా అభివర్ణిస్తున్నారు. పనిలో పనిగా ఇండియా కూటమిపై మండిపడుతున్నారు. బీఆర్ఎస్ ఉద్దేశంతో బీజేపీతో పొత్తు పెట్టుకుంటామన్న సందేశం కాకపోయినా తాము ఇండియా కూటమివైపు వెళ్లడం లేదనే సందేశం పంపడం కావొచ్చని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి. గతంలో బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ బీజేపీతో కలిసేందుకు ప్రయత్నించారని స్వయంగా ప్రధాని మోదీనే చెప్పారు. పార్టీని కాపాడుకోవాలంటే బీజేపీకి సన్నిహితం కాక తప్పదన్న భావన కేసీఆర్ గతంలోనే వ్యక్తం చేశారు. ఇప్పుడు అధికారం పోయింది. ఇప్పుడు బీజేపీ హైకమాండ్ నుంచి ప్రతిపాదన వస్తే ఖచ్చితంగా పొత్తు పెట్టుకోక తప్పదన్న అంచనాలు ఉన్నాయి. బీజేపీ ఆలోచన ఎలా ఉందో తెలియదు.

### పొత్తు పెట్టుకున్నా పెట్టుకోకపోయినా బీఆర్ఎస్ ముప్పే

ఇప్పుడు బీఆర్ఎస్‌కు పోటీగా రెండు జాతీయ పార్టీలు ఉన్నాయి. ఒకటి రాష్ట్రంలో అధికారంలో ఉంది. మరొకటి కేంద్రంలో అధికారంలో ఉంది. ఈ రెండు పార్టీలను కేసీఆర్ ఎదుర్కోవాల్సి ఉంది. కాంగ్రెస్ పార్టీ గత అనుభవాల కారణంగా ఖచ్చితంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఆకర్షిస్తుంది. ఇక బీజేపీ గురించి చెప్పాల్సిన పని లేదు. ఎంత బలమైన పార్టీ అయినా రెండు జాతీయ పార్టీలతో పోరాడటం అంటే కేసీఆర్ కు, బీఆర్ఎస్‌కు అంత తేలిక కాదు. ఎందుకంటే పదేళ్ల పాటు అధికారంలో ఉండటం వల్ల అనేక రకాల ఆరోపణల లగేజీ మోసుకు తిరగాల్సి వస్తోంది. సీఎంగా ఉండటం వల్ల ఢిల్లీ లిక్కర్ స్కాంలో కవిత అరెస్టు కాకుండా తప్పించగలిగారని చెప్పుకున్నారు. కానీ ఇప్పుడు పవర్ పోయింది. ఇప్పుడు నిస్సహాయంగా చూస్తూ ఉండాల్సిందే. రాష్ట్ర ప్రభుత్వం చేసే విచారణల వల్ల మరింత టెన్షన్ ఎదుర్కోవాలి. అందుకే ఇప్పుడు ఏదో ఓ జాతీయ పార్టీతో కేసీఆర్ అవగాహనకు రావాల్సి ఉంటుంది. నిన్నామొన్నటిదాకా జాతీయ రాజకీయాల్లో బీఆర్ఎస్ కు రెండు చాయిస్ లు ఉన్నాయి. రెండు పార్టీల్లో దేనితోనైనా కలిసే అవకాశం ఉంది. కానీ ఇప్పుడు తెలంగాణలోకాంగ్రెస్ అధికారంలోకి రావడం వల్ల ఆ పార్టీతో కలిసే అవకాశం ఉండదు. అలా కలిస్తే నేరుగా బీజేపీ నోట్లో చిక్కినట్లే. ఇక మిగిలింది బీజేపీతో కలవడమే. అలా కలిస్తే పార్టీని కాపాడుకోగలరా అంటే తాత్కలికంగా అన్న సమాధానం వస్తుంది. బీజేపీతో పొత్తు పెట్టుకున్న మరు క్షణం బీఆర్ఎస్ సైజ్ తగ్గిపోతుంది. బీఆర్ఎస్ బలహీనపడిపోతుంది. మెల్లగా ఆ పార్టీ ప్రాధాన్యాన్ని కోల్పోతుంది. ఓ రకంగా బీజేపీనే మొత్తం లాగేస్తూ పోతుంది. వచ్చే ఎన్నికల నాటికి బీఆర్ఎస్ ను బీజేపీ నిర్వీర్యం చేసినా ఆశ్చర్యం లేదు. ఎలా చూసినా బీఆర్ఎస్‌కు అత్యంత కఠినమైన పరిస్థితులు ఉన్నాయని అనుకోవచ్చు.

### లోక్‌సభ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలగొట్టే షరతుతో బీజేపీతో చేతులు కలుపుతారా.?

కేసీఆర్ ఇప్పుడు రెండే ఆప్షన్లు ఉన్నాయని అందులో ఒకటి ఒంటరిగా రెండు జాతీయ పార్టీలతో ఫైట్ చేయడం రెండోది బీజేపీతో కలవడం. రెండు ఆప్షన్లు కూడా రెండు వైపులా పదునున్న కత్తిలాంటివే. కేసీఆర్‌కు ఇది అత్యంత గడ్డు పరిస్థితి. బీజేపీ పొత్తు పెట్టుకోవాలని హుకుం జారీ చేస్తే తిరస్కరించలేని నిస్సహాయ స్థితిలో ఇప్పుడు బీఆర్ఎస్ ఉంది. అయితే బీఆర్ఎస్ ను కాపాడుకోనడానికి కేసీఆర్ కు ఇక్కడ ఓ ఆప్షన్ ఉంది. తెలంగాణ ఎన్నికల్లో పొత్తులు పెట్టుకుని పోటీ చేసిన తర్వాత ప్రభుత్వాన్ని మార్చేందుకు సహకరించాలని తెలంగాణలోనూ బీఆర్ఎస్, బీజేపీ కూటమి ఏర్పాటుకు సహకరించాలని కోరే అవకాశం ఉంది. ఈ ఒప్పందంతో కేసీఆర్ పొత్తు పెట్టుకుంటే.. పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో ఏకపక్ష విజయం సాధిస్తే కాంగ్రెస్ ను ఇబ్బంది పెట్టవచ్చు. అయితే బీజేపీ, బీఆర్ఎస్ మధ్య ఎలాంటి సంప్రదింపులు జరుగుతున్నాయో స్పష్టత లేదు. రాజకీయాలు డైనమిక్‌గా మారిపోతున్నాయి. ఎప్పుడు ఏదైనా జరగవచ్చని అనుకోవచ్చు.

## మనకూ పాలస్తీనా, గాజా పరిస్థితే

మార్చుకోలేం అంటూ అటల్ బిహారీ వాజ్‌పేయి తరచూ చెప్పేవారని తెలిపారు. పొరుగువారితో మనం స్నేహంతో ఉంటే ఇద్దరూ ప్రగతి సాధించవచ్చని ఫరూక్ అబ్దుల్లా పేర్కొన్నారు. యుద్ధం ఒక్కటే మార్గం కాదని చర్చలు ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాల్సి ఉంటుందని ప్రధాని నరేంద్ర మోదీ చెప్తున్నారన్న ఫరూక్ అబ్దుల్లా మరి ఆ చర్చలు ఎక్కడ అంటూ ప్రశ్నించారు. ఇక పాకిస్థాన్ ప్రధానిగా నవాజ్ షరీఫ్ పగ్గాలు చేపడుతున్న తరుణంలో కూడా భారత్‌తో చర్చలకు సిద్ధమని ప్రకటించారు. కానీ భారత్ చర్చలు జరపకపోవడానికి కారణం ఏంటని ప్రశ్నించారు. చర్చల ద్వారా మనం పరిష్కారం కనుగొనలేకపోతే గాజా, పాలస్తీనాకు పట్టిన గతే మనకూ ఎదురుకావచ్చని ఫరూక్ అబ్దుల్లా వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఇక భారత్ పాక్ సమస్యపై ఫరూక్ అబ్దుల్లా చేసిన వ్యాఖ్యలపై అధికార బీజేపీ తీవ్ర విమర్శలు గుప్పించింది. భారత్ పాక్ చర్చల గురించి జమ్మూ కాశ్మీర్‌కు చెందిన ఓ సీనియర్ నేత ఇలాంటి వ్యాఖ్యలు చేయడం విచారకరమని బీజేపీ సీనియర్ నేత డాక్టర్ హీనా షఫీ భట్ విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని భారత్ పాకిస్తాన్ ముందు తలవంచదని చర్చలకు భారత్ ప్రయత్నించినా పాకిస్థాన్ పదే పదే దాడులు చేస్తోందని తెలిపారు.

## గ్రామీణ ఆణిముత్యాలను దేశానికి అందిస్తాం

క్రికెట్ ఆడి సందడి చేశారు. క్రీడలకు స్పోర్ట్స్‌మెన్ స్పిరిట్ చాలా అవసరమని సీఎం జగన్ అన్నారు. ఆడుదాం ఆంధ్రా టోర్నమెంట్ 2023లో క్రీడలకు సంబంధించి సీఎం జగన్, క్రీడాకారులతో ప్రమాణం చేయించారు. ఈ క్రీడా సంబురాలు దేశ చరిత్రలోనే మైలురాయి అన్నారు ముఖ్యమంత్రి . అందరూ పాల్గొనే ఓ గొప్ప పండుగ.. మంచి ఆరోగ్యానికి ?క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. వ్యాయామం వల్ల బీపీ, డయాబెటిక్ వంటివి అదుపులో ఉంటాయన్నారు. గ్రామస్థాయిలో క్రీడలు ఎంతో అవసరమని అందుకే గ్రామస్థాయి నుంచి అడుగులు వేస్తున్నామన్నారు. గ్రామాల్లోని ఆణిముత్యాలను వెతికి దేశానికి అందిస్తామని గ్రామస్థాయి క్రీడాకారులను అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 15004 గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో పోటీలు జరుగుతాయన్నారు. 9వేల ప్లే గ్రౌండ్స్‌ను ఏర్పాటు చేశామని 47 రోజులు, ఐదు దశల్లో పోటీల నిర్వహణ ఉంటుందన్నారు. క్రీడా సంబరాలు ఇకపై ప్రతీ ఏడాది జరుగుతాయని రూ.12కోట్లకుపైగా నగదు బహుమతులు అందిస్తామన్నారు. దేశంలోనే అతి పెద్ద మెగా టోర్నీని నిర్వహిస్తుమన్నారు సీఎం. ప్రతి జిల్లాకు జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులను బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రభుత్వం నియమించింది. 33 లక్షల జట్లు పోటీ పడేందుకు అనువుగా 9,478 క్రీడా మైదానాలను తీర్చిదిద్దారు. డిసెంబర్ 26 నుంచి ఫిబ్రవరి 10వతేదీ వరకు 47 రోజుల పాటు ఆడుదాం ఆంధ్ర పోటీలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. తొలి దశలో జనవరి 9వతేదీ నాటికి గ్రామ/వార్డు సచివాలయాల స్థాయిలో పోటీలను పూర్తి చేయనున్నారు. షెడ్యూల్ ప్రకారం జనవరి 10 నుంచి 23 వరకు మండల స్థాయిలో, జనవరి 24 నుంచి 30 వరకు నియోజకవర్గ స్థాయిలో, జనవరి 31 నుంచి ఫిబ్రవరి 5వ తేదీ వరకు జిల్లా స్థాయిలో, ఫిబ్రవరి 6వతేదీ నుంచి 10వ తేదీ వరకు రాష్ట్ర స్థాయి పోటీలు జరగనున్నాయి. ప్రతి రోజు ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం 7 గంటలకు వరకు పోటీలు నిర్వహించేలా షెడ్యూల్ ఖరారు చేశారు. పాఠశాల విద్యాశాఖ పీఈటీలు, పీడీలతో పాటు శాప్ కోచ్‌లు, క్రీడా సంఘాలను పోటీలు సమర్థంగా నిర్వహించేలా సమాయత్తం చేశారు. ఇప్పటికే రిఫరీలుగా 1.50 లక్షల మంది వాలంటీర్లకు ప్రత్యేక శిక్షణ అందించారు. క్రీడాకారుల మొబైల్ ఫోన్లకు మ్యాచ్‌ల సమాచారాన్ని ఎప్పటికప్పుడు పంపించనున్నారు.నియోజకవర్గ స్థాయిలో ఐదు రకాల క్రీడాంశాల్లో ప్రొఫెషనల్స్‌ను గుర్తించేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేశారు. క్రికెట్‌లో చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే), ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్, బ్యాడ్మింటన్‌లో సింధు, శ్రీకాంత్ బృందాలు, వాలీబాల్‌లో ప్రైమ్ వాలీబాల్, కబడ్డీలో ప్రోకబడ్డీ ఆర్గనైజర్లు, ఖోఖోలో రాష్ట్ర క్రీడా సంఘ ప్రతినిధులు టాలెంట్ హంట్ చేయనున్నాయి. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో ప్రతిభగల క్రీడాకారులను గుర్తించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. అనంతరం వారికి వివిధ స్థాయిలో అంతర్జాతీయ శిక్షణ అందించడం, ఐపీఎల్ లాంటి ప్రతిష్టాత్మకం ఈవెంట్‌లో అవకాశం కల్పించే దృక్పథంతో పోటీలను నిర్వహిస్తోంది.

## ఫాక్స్‌కాన్‌కు మా నుంచి సంపూర్ణ మద్దతు

చెప్పారు. రాష్ట్రాన్ని పారిశ్రామికంగా దేశంలోనే అగ్రగామిగా ఉంచేందుకు విధానపరంగా తీసుకోవాల్సిన అన్ని చర్యలను తీసుకుంటామని అన్నారు.2023 ఏడాది మార్చిలో తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఫాక్స్ కాన్ తెలంగాణలో పెట్టుబడులు పెడుతున్నట్లుగా ప్రకటించిన సంగతి తెలిసిందే. ఫాక్స్‌కాన్ సంస్థ ఎలక్ట్రానిక్స్ డివైజ్‌లు, ఉపకరణాలు తయారు చేస్తామని, సదరు కర్మాగారాలను ఏర్పాటు చేయడం ద్వారా వాటిలో ఒక లక్ష ఉద్యోగాలను కల్పిస్తామనే హామీతో తెలంగాణ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. మొదటి దశలో, వచ్చే రెండేళ్లలో 25 వేల ఉద్యోగాలు ఈ సంస్థ కల్పించనుంది. ఫాక్స్‌కాన్ సంస్థ యాపిల్ ఐ ఫోన్లను తయారుచేస్తుంటుంది. ఫాక్స్‌కాన్ ప్రధాన క్లైంట్స్ లో గూగుల్, షియోమి, అమెజాన్, అలీబాబా గ్రూప్, సీస్కో, డెల్, ఫేస్‌బుక్, సోని, మైక్రోసాఫ్ట్, నోకియా వంటి దిగ్గజ సంస్థలు ఉన్నాయి. చైనా, వియత్నాం, థాయ్‌లాండ్, మలేషియా, అమెరికా, యూరప్, భారత్ సహా 24 దేశాలలో ఫాక్సాకాన్ సంస్థ కార్యకలాపాలు సాగిస్తుంది. మన దేశంలో ఏపీ (శ్రీ సిటి), తమిళనాడు (శ్రీ పెరంబుదూర్), తెలంగాణ (కొంగర కలాన్), కర్ణాటకలో (బెంగళూరు) సంస్థకు కర్మాగారాలు ఉన్నాయి. ఫాక్స్‌కాన్ కంపెనీకి కేంద్రం నుంచి 50 శాతం, తెలంగాణ ప్రభుత్వం నుంచి 25 నుంచి 30 శాతం వరకు ప్రోత్సాహకాలు అందిస్తున్నారు. కర్ణాటక, తమిళనాడు మొదలైన పొరుగు రాష్ట్రాలు కూడా ఇలాంటి ప్రోత్సాహకాలు అందిస్తున్నాయి. అయితే ఇందులో 10 శాతం ఈక్విటీని రాష్ట్రం తీసుకోనుంది.

## పడిపోతున్న ఉష్ణోగ్రతలు

స్థానాల్లో ఆదిలాబాద్ 9.2, మెదక్‌లో 11.6, రామగుండంలో 13.6, హకీంపేట్14.6, దుండిగల్ 14.7, నిజామాబాద్ 15.1, హనుమకొండ 15.5, హైదరాబాద్ 15.5 డిగ్రీలుగా ఉంది. అత్యధిక ఉష్ణోగ్రత విషయానికి వస్తే ఖమ్మంలో 31 డిగ్రీలు రిజిస్టర్ అయింది. పొగమంచు తెలంగాణ రాష్ట్రాన్ని కమ్మేస్తోంది. ఉదయం పది గంటలకి కూడా సూర్యుడు కనిపించడం లేదు. పది అడుగుల దూరంలో ఉన్న వస్తువులు, వాహనాలు, బిల్డింగ్స్, మనుషులు కనిపించడం లేదు. చలికి గజగజ వణికిపోతోంది. బయటకు రావాలంటే భయపడిపోతోంది. కింది స్థాయిలోని గాలులు తూర్పు, ఆగ్నేయ దిశల నుంచి తెలంగాణ రాష్ట్రం వైపుకి వీస్తున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. దీని కారణంగా రెండు రోజులు తెలంగాణ రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది. తెలంగాణలో ఎలాంటి వాతావరణ హెచ్చరికలను జారీ చేయలేదు. ఉత్తర తెలంగాణలో ఆదిలాబాద్, కుమ్రం భీం, నిర్మల్, మంచిర్యాల జిల్లాలకు మాత్రం చలి విషయంలో ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. మిగతా కొన్ని తెలంగాణ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ అయింది.

## ఆ తప్పులు చేయొద్దు

– టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన మంచి పనులు, అభివృద్ధి, సంక్షేమం, పార్టీ నాయకత్వం యొక్క దూరదృష్టి, వారి విజయాలు మొదలైన విషయాలను ప్రజలతో పంచుకోవాలి.– వైసీపీ ప్రభుత్వ నిర్ణయాల వల్ల ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులు, వారు పడుతున్న కష్టాలు, విధాన నిర్ణయాలలో తప్పులు, అధికార పార్టీ అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలు వంటివాటి పోస్టింగ్ లు పెట్టాలి, అలాంటి విషయాలపైనే ఫోకస్ చేయాలి.

### చేయకూడనివి

బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలపై అనవసరంగా పోస్టింగ్ లు వద్దని చెప్పింది టీడీపీ అధిష్టానం. అదే సమయంలో సినీ నటులపై కూడా అనవసరంగా కామెంట్లు చేయొద్దని సూచించింది. ఇక జనసేన విషయంలో టీడీపీ సోషల్ మీడియా ద్వారా అవసరమైన మేరకే స్పందించాలని చెప్పింది. జనసేన, టీడీపీ అధికారికంగా కలిసి ఎన్నికలను ఎదుర్కొంటున్నాయి కాబట్టి పొత్తు అధికారికంగా ఖరారైంది కాబట్టి ఎవరూ ఆ పొత్తుకి ఇబ్బంది కలిగేలా వ్యవహరించొద్దని సూచించారు నేతలు. పార్టీకి అవసరమైన విషయాలపై మాత్రమే స్పందించాలని, అవసరం లేనివాటిపై పోస్టింగ్ లు పెడితే అసలు ప్రజల్లోకి వెళ్లాల్సిన విషయాలు పక్కదారి పడుతున్నాయని చెబుతున్నారు నేతలు. పార్టీలో, పార్టీ అనుబంధ విభాగాలలో వివిధ పదవులలో, హోదాలలో ఉన్నవారు తమ బాధ్యతను గుర్తుంచుకోవాలని టీడీపీ అధిష్టానం చెప్పింది. పార్టీ తమపై పెట్టుకున్న నమ్మకాన్ని, తమకు అప్పగించిన బాధ్యతను శ్రద్ధతో నిర్వహించాలని విజ్ఞప్తి చేసింది. టీడీపీ – జనసేన పొత్తు, అభ్యర్థుల ఎన్నిక, తదితర అంశాలను పూర్తిగా పార్టీ అధినాయకత్వానికి వదిలేసి, సోషల్ మీడియా ప్రచారంపై మాత్రమే ఫోకస్ పెట్టాలని సూచించింది.

### అలాంటి వారితో జాగ్రత్త

జనసేన ముసుగులో లేదా ఏదైనా కులం ముసుగులో ఐప్యాక్ పేటీఎం అకౌంట్స్ నుంచి రెచ్చగొట్టేలా పోస్టులు వస్తుంటాయని, వాటి పట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది టీడీపీ అధిష్టానం. అలాంటి పోస్ట్ లకు బదులు ఇవ్వకుండా, స్పందించకుండా వదిలేయాలని.. చివరకు వారే ప్రయత్నించి, ప్రయత్నించి ఆగిపోతారని చెప్పింది. టీడీపీకి మద్దతుగా పోస్ట్ లు పెడుతున్నవారు, ఎక్కువ సంఖ్యలో ఫాలోవర్స్ ఉన్నవారు దయచేసి వివాదాస్పద పోస్ట్ లకు 3 నెలలపాటు దూరంగా ఉండాలని అధిష్టానం చెబుతోంది. 2024 ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ మన ప్రధాన లక్ష్యం అని వివరించారు నేతలు.

## ఏపీలో షర్మిలకు రెడ్ కార్పెట్

పార్టీ స్థితిగతులపై ఆరా తీయనుంది. పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేసుకోవడం, ఎన్నికల్లో గెలుపు కోసం అనుసరించాల్సిన వ్యూహాలు, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక వంటి అంశాలపై చర్చించనుంది. ఈ భేటీలో షర్మిల అంశం ప్రస్తావనకు వస్తుందని చెబుతున్నారు. కీలక ప్రకటన వెలువడినా ఆశ్చర్యపోనక్కర్లేదని అంటున్నారు.ఈ పరిణామాలపై తాజాగా ఏపీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు స్పందించారు. వైఎస్ షర్మిల ఏపీ కాంగ్రెస్‌లోకి వస్తే ఆహ్వానిస్తామని అన్నారు. పార్టీ అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకున్నా, దానికి తాము శిరసా వహిస్తామని వివరించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి తనయగా పార్టీలోకి చేరే హక్కు ఆమెకు ఉందని, దీనికి అందరూ స్వాగతించాల్సి ఉంటుందని అన్నారు. షర్మిలకు ఎలాంటి బాధ్యతలను అప్పగించినా దాన్ని కాదనే హక్కు ఏపీ కాంగ్రెస్‌లో ఎవరికీ లేదనీ తేల్చి చెప్పారు గిడుగు రుద్రరాజు. తుది నిర్ణయం అధిష్ఠానానిదేనని తేల్చి చెప్పారు. షర్మిల రాకను ఎవరూ అభ్యంతరం పెట్టరనే తాను భావిస్తున్నానని చెప్పారు. ఆమె రాకను తాను స్వాగతిస్తానని పేర్కొన్నారు.

## లోక్‌సభ ఎన్నికలకు 90 రోజుల ప్లాన్

ఎన్నికలకు సమాయత్తం అవుతున్నామన్నారు. జనవరి నెలలో పార్టీ సంస్థాగత బలోపేతంపై దృష్టి పెడతామన్నారు. యువత బీజేపీ వైపు ఉందన్నారు. జనవరి 22 అయోధ్య రామాలయ ప్రారంభోత్సవం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ భాగస్వామ్యం కావాలని నిర్ణయించిందని కిషన్ రెడ్డి అన్నారు.

### లోక్‌సభ ఎన్నికల వ్యూహం ఖరారుకు తెలంగాణకు అమిత్ షా

లోక్‌సభ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాన్ని ఖరారు చేసేందుకు 28వ తేదీన కేంద్రమంత్రి అమిత్ షా తెలంగాణకు రానున్నారు. రంగారెడ్డి జిల్లా కొంగర్ కలాన్‌లో పార్లమెంట్ ఎన్నికలపై అమిత్ షా సమావేశం నిర్వహించనున్నారు. మండల అధ్యక్షుల నుంచి రాష్ట్ర అధ్యక్షుడు వరకు 1200 మందితో భేటీ కానున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో చేపట్టాల్సిన వ్యూహంపై నేతలకు దిశానిర్దేశం చేయనున్నారు. అదే రోజు అసెంబ్లీలో బీజేపీ శాసనసభ పక్ష నేతను నిర్ణయించనున్నారు.తెలంగాణా రాష్ట్రంలో పది పార్లమెంట్ సీట్లు గెలుపే లక్ష్యంగా బీజేపీ ప్రణాళికలు రూపొందిస్తోంది. గత లోక్‌సభ ఎన్నికల్లో నాలుగు ఎంపీ సీట్లు గెలిచిన బీజేపీ తాజా అసెంబ్లీ ఎన్నికల్లో 8 ఎమ్మెల్యే సీట్లు గెలిచింది. ఇదే ఊపుతో పార్లమెంట్ ఎన్నికలకు బీజేపీ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

## ప్రధానితో ముగిసిన భేటీ

జాతీయ హోదా ఇవ్వాలని విభజన చట్టంలో పేర్కొన్నారని అందులో భాగంగా పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించాలని కోరినట్టు పేర్కొన్నారు. వాటితో పాటు ఐఐఎం, సైనిక్ స్కూల్ ఏర్పాటు చేయాలని కూడా అడిగినట్టు చెప్పారు. నేషనల్ హైవేస్ అథారిటీకి సంబంధించి 14 ప్రపోజల్స్ అప్‌గ్రేడ్ కోసం పెండింగ్‌లో ఉన్నాయని వాటి కూడా వెంటనే మంజూరు చేయాలని కోరినట్టు చెప్పారు.విభజన చట్టం ప్రకారం వెనుకబడిన ప్రాంతాలకు రావాల్సిన నిధులు కూడా చాలా వరకు పెండింగ్‌లో ఉన్నాయని వాటికి సైతం వెంటనే మంజూరు చేసే విధంగా ఆర్థిక శాఖకు ఆదేశాలివ్వాలని విజ్ఞప్తి చేసినట్టు భట్టి తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ ఆర్థిక అరాచకత్వం వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తం అయ్యిందని తెలంగాణ అప్పుల్లో కూరుకుపోయిందని వివరించినట్టు తెలిపారు. అయితే అప్పుల్లో కూరుకుపోయిన తెలంగాణకు ఆర్థిక సాయం చేయాలని ప్రధానికి విజ్ఞప్తి చేసినట్టు చెప్పుకొచ్చారు. కాగా తాము చర్చించిన అన్ని అంశాలపై ప్రధాని మోదీ సానుకూలంగా స్పందించారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి రావాల్సిన అన్ని నిధులు ఇస్తామని హామీ ఇచ్చారని భట్టి వివరించారు.

## దేశంలో కొవిడ్ పంజా

కేసులు బయట పడినట్లు కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ గణాంకాలు వెలువరించింది. మరో ముగ్గురు వైరస్ ధాటికి బలయ్యారని పేర్కొంది. ఈ కొత్త కేసులతో కలిపి దేశంలో యాక్టివ్ కేసుల సంఖ్య 4170 కి చేరినట్లు కేంద్రం తెలిపింది. అయితే చనిపోయిన ముగ్గురు కర్ణాటక రాష్ట్రానికి చెందిన వారే కావడం ఆ రాష్ట్రంలో కరోనా టెర్రర్ నెలకొంది. ఈ 3 మరణాలతో కలిపి దేశవ్యాప్తంగా కొవిడ్ మృతుల సంఖ్య 5,33,337కి ఎగబాకింది. ఇక దేశవ్యాప్తంగా 220.67 కోట్ల కరోనా వ్యాక్సిన్ డోసులు పంపిణీ చేసినట్లు కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ వెల్లడించింది. మరోవైపు ప్రస్తుతం దేశంలో కరోనా కేసులు పెరుగుదలకు కొవిడ్ సబ్ వేరియంట్ జేఎన్ 1 కారణమని తెలుస్తోంది. దేశవ్యాప్తంగా జేఎన్ 1 కేసులు పెరుగుతున్నాయి. ఆదివారం వరకు దేశంలో 64 జేఎన్ 1 వేరియంట్ కేసులు నమోదైనట్లు అధికార వర్గాలు తెలిపాయి. దేశంలో కొత్త వేరియంట్, కరోనా కేసులు పెరుగుతున్న దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సూచిస్తున్నాయి. వీటిలో అత్యధికంగా గోవాలో 34 కేసులు వెలుగుచూశాయి. మహారాష్ట్రలో 9, కర్ణాటక 8, కేరళ 6, తమిళనాడు 4, తెలంగాణలో 2 కేసులు నమోదయ్యాయి. ముఖ్యంగా ఉత్తరప్రదేశ్, కేరళలో ఈ జేఎన్ 1 వేరియంట్ కేసులు వేగంగా వ్యాప్తి చెందుతున్నట్లు అధికారులు తెలిపారు. ఈ క్రమంలోనే ఆర్టీపీసీఆర్ పరీక్షలను పెంచాలని రాష్ట్రాలను కేంద్రం ఆదేశించింది. ఈ క్రమంలోనే కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ అధ్యక్షతన మంగళవారం జరగనున్న ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో కరోనా మహమ్మారి కట్టడికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశ నిర్దేశం చేయనున్నారు.

### 28 నుంచి 6 గ్యారంటీ

## దరఖాస్తులు

**నిజామాబాద్ :** ఆరు గ్యారెంటీల అమలుపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. అందులో భాగంగా అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని నిర్ణయించింది. ఈ నెల 28వ తేదీ నుంచి జనవరి 6 వరకు సంబంధించి అర్హు?ల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నారు. ప్రజాపాలన పక్కద్బందీగా అమలు చేసేందుకు ఉమ్మడి జిల్లాలకు మంత్రులను ఇంఛార్జిలుగా ఇప్పటికే సర్కారు నియమించిన విషయం తెలిసిందే.నిజామాబాద్ జిల్లాకు ఇంచార్జి మంత్రిగా రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నియమితులయ్యారు. మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు నిజామాబాద్ కలెక్టరేట్లోని ఐడిఓసి సమావేశ మందిరంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కలెక్టర్లు, అధికారులతో సమావేశమై మంత్రి దిశానిర్దేశం చేయనున్నారు.ఈ సమావేశం నిర్వహణ కోసం నియోజకవర్గాల వారీగా ఆర్డీవోలను, మండల ప్రత్యేక అధికారులుగా జిల్లా అధికారులను, మున్సిపల్ వార్డు వారీగా అధికారులను నియమించారు.

ఈ సమావేశానికి రెవెన్యూ డివిజనల్ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు తప్పక హాజరు కావలసిందిగా కలెక్టర్లు ఆదేశించారు.జిల్లాలో ప్రజా పాలన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించేందుకు నియోజకవర్గం, మండల, గ్రామస్థాయిలలో ప్రత్యేక అధికారుల బృందాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఆయా గ్రామాలలో గ్రామ సభలు ఏర్పాటు చేసి మహాలక్ష్మి, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత, రైతు భరోసా తదితర పథకాలు (ఆరు గ్యారెంటీ)ల కోసం ఉదయం 8 నుండి 12 గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 2 నుండి 6 గంటల వరకు రెండు ధపాలుగా దరఖాస్తులు స్వీకరించనున్నారు.జిల్లాలో అర్హులైన లబ్ధిదారులకు దశలవారీగా సామాజిక భద్రత, సంక్షేమ పథకాలు ఆరు గ్యారెంటీలు అందించడం కోసం దరఖాస్తుల స్వీకరణ కోసం ఒకరోజు ముందు ఆయా గ్రామాలలో, వార్డుల్లో దండోరా (టామ్ టామ్) వేయించి, సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించనున్నారు.గ్రామస్థాయిలో గ్రామపంచాయతీ, పట్టణ స్థాయిలో వార్డు ఆఫీసులలో కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కార్యక్రమాలు నిర్వహించబోయే తేదీలు సమయాలను ముందస్తుగా ప్రజలకు తెలియజేయాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు.

# అప్పుల భారం ప్రజలపై

# - ఆస్తుల క్రెడిట్ బీఆర్ఎస్‌కా.?

### - కేటీఆర్‌కు భట్టి కౌంటర్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ప్రభుత్వ శ్వేత పత్రానికి కౌంటర్ పేరిట బీఆర్ఎస్ స్వేద పత్రం రిలీజ్ చేయడంపై తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఘాటు విమర్శలు చేశారు. బావ, బావ మరది చెమట కక్కి సంపాదించారా? అని కేటీఆర్, హరీష్‌రావులను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. బేగంపేట ఎయిర్ పోర్ట్‌లో మీడియాతో మాట్లాడారు. "ఏదో సాధించినట్లు బీఆర్ఎస్ స్వేద పత్రం అంటూ రిలీజ్ చేశారు. ఆ బావ, బావ మరిది వాళ్లేదో కష్టపడి చెమట చిందించి సంపాదించినట్లు చెబుతున్నారు. తెలంగాణ ప్రజల చెమటతో వచ్చిన ఆదాయం అది. వాళ్లు చేసిన అప్పుల్ని తీర్చాలంటే ఇప్పుడు తెలంగాణ ప్రజలు స్వేదం చిందించాల్సిందే కదా! ఇందులో వాళ్ళు చేసిన గొప్పతనం ఏముందని భట్టి విక్రమార్క ప్రశ్నించారు.

### - అడ్డగోలు అప్పులు చేసిన బీఆర్ఎస్

దశాబ్ద కాలంగా పరిపాలన చేసిన బిఆర్ఎస్ అడ్డగోలుగా అప్పులు చేసి, ఆస్తులు సృష్టించామని గొప్పగా సమర్థించుకోవడం సిగ్గుచేటు అన్నారు. టిఆర్ఎస్ చేసిన ఏడు లక్షల కోట్ల రూపాయల అప్పును తెలంగాణ ప్రజలు చెమటోడ్చి తీర్చాల్సిందే కదా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో విడుదల చేసిన శ్వేత పత్రంలో పేర్కొన్న అప్పులు వాస్తవమా? కాదా? రాష్ట్ర ప్రజలకు వాస్తవాలు తెలియజేయాల్సిన బాధ్యత మా పైన ఉందన్నారు. తలసరి ఆదాయం పెంచామని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. టిఆర్ఎస్ 10 సంవత్సరాల కాలంలో పేదవాళ్లు మరింత పేదవాళ్లుగా, ధనవంతులు సంపన్నులుగా మారారని అన్నారు.

### - తెలంగాణలో పేదలు - ధనికుల మధ్య పెరిగిన అంతరం

రాష్ట్ర రాజధాని హైదరాబాదులో ఒక సంపన్నుడికి రెండు లక్షల చదరపు అడుగుల స్థలంలో ఇల్లు నిర్మించుకుంటే గ్రామీణ ప్రాంతంలో ఉన్న ఒక పేదవాడు 40 చదరపు గజాలలో ఇల్లును నిర్మించుకున్నాడని వీరిద్దరి తలసరి ఆదాయం ఒకే విధంగా పెంచామని చెప్పడం బిఆర్ఎస్ చెప్పడం సమంజసం కాదన్నారు. పది సంవత్సరాల కాలంలో అప్పులు చేసిన బిఆర్ఎస్ ఆస్తులను సృష్టిస్తే మరి కండ్లకు కనిపించాలి కదా! రాష్ట్రంలో ఒక కొత్త ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేశారా? కొత్తగా సర్వీసు సెక్టార్ ఏర్పాటు చేశారా? కొత్తగా పరిశ్రమలు తీసుకొచ్చారా,? కోల్డ్ ఇండస్ట్రియల్ ఏమైనా నెలకొల్పారా? కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు ఏమైనా తెచ్చారా? రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారం తెలంగాణకు రావలసిన హామీలను 10 సంవత్సరాలుగా తీసుకురావడంలో ఘోరంగా వైఫల్యం చెందిన బిఆర్ఎస్ అప్పులు చేసి ఆస్తులు సృష్టించామని గొప్పగా సమర్థించుకోవడం సిగ్గుచేటు అని విమర్శించారు.

### - త్వరలో అవినీతిపై జ్యూడీషియల్ విచారణ ప్రారంభం

ఎన్నికల ప్రచార సమయంలో రాహుల్ గాంధీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక టిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అవినీతి



కక్కిస్తామని చెప్పినట్లుగా జ్యూడిషల్ విచారణకు ఈ ప్రభుత్వం ఆదేశించిందన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అతలాకుతలం చేసి ప్రజలకు చెందాల్సిన సంపదను దోపిడీ చేసిన గత పాలకుల అవినీతిపై విచారణ మొదలైందని, లెక్కలు కట్టి వారి నుంచి దోపిడీ చేసిన సొమ్మును కచ్చితంగా కక్కిస్తామని స్పష్టం చేశారు.

# విడుదలకు సిద్ధంగా డెవిల్

సినీ లవర్స్.. ఈ డిసెంబర్ నెలను ఎంతగానో ఎంజాయ్ చేశారు. పాన్ ఇండియా రేంజ్‌లో యానిమల్, డంకీ, సలార్ వంటి భారీ బడ్జెట్ చిత్రాలు విడుదలై బ్లాక్‌బస్టర్ హిట్ కొట్టిన సంగతి తెలిసిందే. దీంతో ఇప్పుడు అందరి దృష్టి నందమూరి కళ్యాణ్ రామ్ స్పై థ్రిల్లర్ 'డెవిల్' సినిమాపై పడింది. ఈ ఏడాది భారీ అంచనాలతో వచ్చిన సినిమాలన్నీ బాక్సాఫీస్ దగ్గర సెన్సేషన్ క్రియేట్ చేశాయి. ఇప్పుడు అలాంటి అంచనాలతో 'డెవిల్' రానుండటంతో అందరిలో ఆసక్తి నెలకొంది.గత ఏడాది బింబిసార వంటి సోషియో ఫాంటసీ చిత్రంతో బ్లాక్ బస్టర్ సాధించాడు కళ్యాణ్ రామ్. ఈ ఏడాదిని 'డెవిల్'తో ఘనంగా పూర్తి చేయాలనుకుంటున్నాడు. ఇప్పటికే సినిమా నుంచి విడుదలైన పాటలు, టీజర్, ట్రైలర్‌లకు అద్భుత స్పందన లభించింది. బ్రిటీష్ కాలంలో గూఢచారి ఎలా ఉండేవారనే విషయాన్ని అసలు ఎవరూ ఊహించలేరు. అలాంటి కొత్త విషయాన్ని డెవిల్ మూవీలో ఆవిష్కరిస్తుండటం విశేషం. సెన్సార్ కార్యక్రమాలు కూడా పూర్తి చేసుకున్న ఈ చిత్రం యు/ఎ సర్టిఫికేట్‌ను పొందింది. 2 గంటల 26 నిమిషాలుగా డెవిల్ రన్ టైమ్‌ను ఫిక్స్ చేశారు. ప్రతి ఫ్రేమ్‌ని రిచ్‌గా అప్పటి బ్రిటీష్ కాలాన్ని ఆవిష్కరిస్తూ రూపొందించారు. మేకింగ్ పరంగా బడ్జెట్ విషయంలో నిర్మాత అభిషేక్ నామా ఎక్కడా రాజీపడలేదని స్పష్టమవుతోంది. సౌందర్ రాజన్ సినిమాటోగ్రఫీ, గాంధీ నడికుడికర్ ఆర్ట్ వర్క్ ఆకట్టుకుంటున్నాయి. హర్షవర్ధన్ రామేశ్వర్ అందించిన నేపథ్య సంగీతం వీటన్నింటినీ నెక్స్ట్ లెవల్‌కు తీసుకెళ్లేలా ఉంది. డెవిల్ సినిమా ఈ నెల 29న తెలుగు, హిందీ, తమిళ్, కన్నడ భాషల్లో రిలీజ్ చేస్తున్నారు. ఈ చిత్రానికి శ్రీకాంత్ విస్సా మాటలు, స్క్రీన్ ప్లే, కథను అందించారు. తమ్మిరాజు ఎడిటర్‌గా వర్క్ చేస్తున్నారు.





## పుష్ప-2 షూట్‌లో బిజీగా
# అల్లు అర్జున్




తదుపరి చిత్రంపై ఇప్పటి నుంచే ప్లాన్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రస్తుతం 'పుష్ప-2' చిత్రంతో బిజీగా ఉన్నారు. ప్రస్తుతం రామోజీ ఫిల్మ్‌సిటీలో చిత్రీకరణ జరుగుతోంది. జాతర నేపథ్యంలో సాగే పాటను చిత్రీకరిస్తున్నారు. అల్లు అర్జున్, రష్మిక మందన్నాపై ఈ పాటను చిత్రీకరిస్తున్నారు. వచ్చే ఏడాది ఆగస్టు 15న విడుదల చేసేలా షూటింగ్ పార్ట్ పూర్తి చేస్తున్నారు. పుష్ప-2 తర్వాత బన్నీ చేయబోయే చిత్రం గురించి ఓ ఆసక్తికర వార్త నెట్టింట వైరల్ అవుతోంది. జవాన్ తో సూపర్‌హిట్ అందుకున్న యంగ్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో అల్లు అర్జున్ నెక్స్ట్ ప్రాజెక్ట్ ఉంటుందని వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. పక్కా కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం ఉండబోతోందట. ఇందులో బన్నీ ఓ కొత్త లుక్‌లో కనిపించనున్నారని సమాచారం. వచ్చే ఏడాదిలో ఈ చిత్రం ప్రారంభించాలని అట్లీ అనుకుంటున్నారట. ప్రస్తుతం దీనిపై చర్చలు జరుగుతున్నాయనీ.. త్వరలోనే దీనికి సంబంధిత వార్తలు వెల్లడించనున్నారని టాక్ వినిపిస్తోంది. 'పుష్ప 2' షూటింగ్ పూర్తి కాగానే అట్లీ ప్రాజెక్ట్‌పై బన్నీ పూర్తి దృష్టి పెట్టనున్నట్లు సమాచారం. 'జవాన్' విజయం సాధించిన సందర్భంగా అల్లు అర్జున్ జవాన్ టీమ్‌ను అభినందిస్తూ ట్వీట్ చేశారు. ఆ పోస్ట్‌కు అట్లీని, మ్యూజిక్ దర్శకుడు అనిరుద్ధ్‌ను ట్యాగ్ చేసి 'నా సినిమాకు కూడా ఇలానే మ్యూజిక్ అందించాలని పేర్కొన్నారు.

## రొమాంటిక్ డ్రామా
# నేపథ్యంలో తండేల్




టాలీవుడ్‌లో త్వరలో సందడి చేయబోతున్న క్రేజీ కాంబోల్లో ఒకటి అక్కినేని నాగచైతన్య -చందూ మొండేటి. తాజాగా ఈ ఇద్దరూ రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో తండేల్ మూవీ చేస్తున్నారని తెలిసిందే. ఈ చిత్రంలో కోలీవుడ్ భామ సాయిపల్లవి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. మేకర్స్ ఇప్పటికే లాంఛ్ చేసిన చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో చైతూ మాస్ లుక్‌లో కనిపిస్తూ అభిమానులను ఖుషీ చేస్తున్నాడు. ఈ మూవీ షూటింగ్ అప్‌డేట్ బయటకు వచ్చింది. లైట్స్ ఆన్.. స్టార్ట్ కెమెరా.. యాక్షన్ అంటూ తండేల్ షూటింగ్ మొదలుపెట్టేసింది చైతూ టీం. నాగచైతన్య, ఇతర నటీనటులపై వచ్చే సన్నివేశాలను ఈ షెడ్యూల్‌లో చిత్రీకరిస్తున్నట్టు సమాచారం. తండేల్‌లో లవ్‌స్టోరీ తర్వాత చైతూ, సాయిపల్లవి కాంబోలో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఈ మూవీలో సాయిపల్లవి శ్రీకాకుళం అమ్మాయిగా కనిపించనుంది. ఇప్పటికే తెలంగాణ యాసలో వినోదాన్ని పంచిన సాయిపల్లవి.. ఈ సారి శ్రీకాకుళం యాసలో పక్కా విలేజ్ గాళ్‌గా ఎలా అలరిస్తుందనేది చూడాలి మరి. 2018లో గుజరాత్ జరిగిన వాస్తవ ఘటనల ఆధారంగా ఈ చిత్రం వస్తున్నట్టు సమాచారం. చైతూ కెరీర్‌లోనే అత్యధికంగా రూ.70 కోట్ల భారీ బడ్జెట్‌తో వస్తున్నట్టు ఫిలింనగర్ సర్కిల్ టాక్. తండేల్‌కు అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. టాప్ బ్యానర్ గీతాఆర్ట్స్‌పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మిస్తున్నారు.కార్తికేయ, సవ్యసాచి, కార్తికేయ 2, ప్రేమమ్ సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్న చందూమొండేటి నుంచి వస్తున్న సినిమా కావడం.. శ్రీకాకుళం బ్యాక్ డ్రాప్ స్టోరీ అవడంతో సినిమాపై అంచనాలు పెరిగిపోతున్నాయి.

## అంబాజీపేట
# మ్యారేజి బ్యాండు

**- కలర్‌ఫొటో ఫేం సుహాస్ కాంపౌండ్ నుంచి వస్తున్న చిత్రాల్లో ఒకటి అంబాజీపేట మ్యారేజి బ్యాండు.**

దుశ్యంత్ కటికినేని దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రంలో శివానీ నగరం హీరోయిన్‌గా నటిస్తోంది. మేకర్స్ ఇప్పటికే విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్, టీజర్ సినిమాపై అంచనాలు




అమాంతం పెంచుతున్నాయి. ఈ చిత్రం నుంచి రిలీజ్ చేసిన గుమ్మా సాంగ్ కూడా నెట్టింట వైరల్ అవుతోంది. కాగా ఈ సినిమా రిలీజ్ అప్‌డేట్‌పై క్లారిటీ ఇచ్చేసింది సుహాస్ టీం. మూవీని వచ్చే ఫిబ్రవరి 2న విడుదల చేస్తున్నట్టు తెలియజేస్తూ కొత్త పోస్టర్‌ను షేర్ చేశారు. ఈ లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. హీరోహీరోయిన్ల మధ్య సరదా లవ్ ట్రాక్‌తో సాగుతున్న గుమ్మా సాంగ్ మ్యూజిక్ లవర్స్ ను ఇంప్రెస్ చేస్తుండగా.. మేకింగ్ వీడియో సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. సుహాస్ టీజర్‌లో ఓ వైపు హెయిర్ సెలూన్ నడిపిస్తూ.. మరోవైపు మ్యారేజి బ్యాండు టీంలో కలిసి పనిచేస్తూ.. శివానీతో లవ్‌లో పడే యువకుడిగా ఫన్, సీరియస్‌గా ఎంటర్‌టైన్ చేయనున్నట్టు తెలియజేశాడు డైరెక్టర్. హీరోహీరోయిన్ల ఫన్నీ లవ్ ట్రాక్, ఇతర సీరియస్ అంశాల చుట్టూ తిరిగే స్టోరీతో సినిమా ఉండబోతున్నట్టు హింట్ ఇచ్చేశాడు. సుహాస్ అండ్ మ్యారేజ్ బ్యాండ్ టీం సాగించే ఫన్ రైడ్‌తో సినిమా ఉండబోతున్నట్టు టీజర్‌తో తెలిసిపోతుంది. ఈ మూవీలో పుష్ప ఫేం జగదీశ్ ప్రతాప్ బండారి, గోపరాజు రమణ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. గీతా ఆర్ట్స్ 2, మహాయణ మోషన్ పిక్చర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి.

# క్లీంకారతో బిజీగా చెర్ ఈ దంపతులు



రామ్ చరణ్ , ఉపాసన కామినేని దంపతులు ఇప్పుడు క్లీంకారతో బిజీగా ఉన్నారు. వీళ్ళిద్దరూ చాలామంది దంపతులకి స్ఫూర్తిదాయకంగా నిలిచారు. అలాగే ఇద్దరూ తమ వ్యక్తిగత పనులతో ఎంతో బిజీగా ఉంటూ కూడా పాప క్లీంకార కోసం ఇద్దరూ తమ కాలాన్ని వెచ్చిస్తున్నారు. అలాగే పండగలు వచ్చినప్పుడు కుటుంబ సభ్యులతో కాలం గడుపుతున్నారు, అందుకే వీళ్ళిద్దరూ బెస్ట్ కపుల్ అనే కాకుండా, బెస్ట్ పేరెంట్స్ అని కూడా అందరూ అంటున్నారు. క్రిస్మస్ పండగ సందర్భంగా రామ్ చరణ్, ఉపాసన ఇద్దరూ తమ పాపతో ఈ పండగని ఆనందంగా జరుపుకున్నారు. ఉపాసన తన ఇన్ స్టాగ్రామ్ లో కొన్ని ఫోటోస్ షేర్ చేశారు. అందులో రామ్ చరణ్, ఉపాసన పాపతో వున్న ఫోటోస్ కాకుండా, అల్లు అర్జున్, స్నేహ దంపతులతో వున్న ఫోటోస్ కూడా షేర్ చేశారు. అలాగే మెగా కుటుంబానికి సంబదించిన అందరితో క్రిస్మస్ పండగ ఎంత బాగా చేసుకున్నారు అన్న విషయం కూడా చెప్పడానికి అందరితో ఒక ఫోటో షేర్ చేశారు. స్నేహితురాలు అయిన నమ్రత శిరోద్కర్ తో కూడా వున్న ఫోటోని షేర్ చేశారు ఉపాసన. కుమార్తెతో వున్న ఫోటో ఇప్పుడు బాగా వైరల్ అవుతోంది అని అంటున్నారు.

## అయోధ్య ప్రతిష్ఠాపనకు
# ప్రభాస్‌కు ఆహ్వానం

### పలువురు సినీ ప్రముఖులకు ఆహ్వానాలు

అయోధ్య రామాలయం ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు సాగుతున్నాయి. వచ్చే ఏడాది జనవరి 22న విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం వైభవంగా జరుగనున్నది. ఈ వేడుకలకు ఓ వైపు చకాచకా ఏర్పాట్లు సాగుతున్నాయి. మరో వైపు శ్రీరామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ వేడుకకు హాజరుకావాలని ప్రముఖులకు ఆహ్వానాలను పంపుతున్నది. ఇందులో భాగంగా ఇప్పటికే దేశంలోని పలువురు రాజకీయ నేతలకు ఆహ్వానాలు అందిన విషయం తెలిసిందే. తాజాగా సినీపరిశ్రమకు చెందిన పలువురు స్టార్స్‌కు ఆహ్వానాలు అందాయి. ఆదిపురుష్' సినిమాలో శ్రీరాముడి పాత్రను పోషించిన దక్షిణాది పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కు తాజాగా ఆహ్వానం అందింది. ఆయనతోపాటు కన్నడ స్టార్ యశ్, బాలీవుడ్ స్టార్స్ రణ్‌బీర్ కపూర్, ఆలియా భట్, అజయ్ దేవ్‌గణ్, సన్నీ దేవోల్, టైగర్ ష్రాప్, ఆయుష్మాన్ ఖురానా కూడా అతిథుల జాబితాలో ఉన్నట్లు సినీ వర్గాల సమాచారం. ఇటు అమితాబ్ బచ్చన్, అక్షయ్ కుమార్, చిరంజీవి, రజినీకాంత్, మోహన్‌లాల్, సంజయ్ లీలా బన్సాలీ, మాధురి దీక్షిత్, అనుపమ్ ఖేర్, ధనుష్, రిషభ్ శెట్టికి కూడా ఆహ్వానాలు అందినట్లు నిర్మాత మహావీర్ సన్నిహిత వర్గాలు తెలిపాయి. జనవరి 22న ఆలయంలో ప్రాణ ప్రతిష్టకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. జనవరి 16న వేడుకలు మొదలై.. అదే నెల 22న ముగియనున్నాయి.జనవరి 15 నాటికి వేడుకలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ పేర్కొన్నారు. 22న గర్భాలయంలో రామ్‌లల్లా విగ్రహ ప్రతిష్టాపన జరుగనుండగా.. ప్రధాని మోదీ హాజరవనున్నారు. ఈ వేడుకకు రాజకీయ నాయకులతోపాటు బౌద్ధ మత గురువు దలైలామా, ముఖేష్ అంబానీతో పాటు నటీనటులు, పారిశ్రామికవేత్తలు, ప్రముఖులు హాజరవనున్నారు. మరో వైపు అయోధ్య రామాలయం ప్రారంభోత్సవ నేపథ్యంలో దేశమంతా వేడుకలు నిర్వహించనున్నారు.



# దేవుడికే శతగోపురం పెడుతున్న దేవాదాయ శాఖ కమిషనర్

- రిటర్మెంట్ అయిన అక్రమాల కోసం అతన్నే నియమించిన కేసీఆర్ సర్కార్
- దేవాదాయ శాఖ లీజు భూములను సబ్ లీజు ఇస్తున్న స్పందించని కమిషనర్
- లక్షల కోట్ల భూముల ఫైళ్ల మాయం వెనక కమిషనర్ అనిల్ కుమార్ హస్తం
- ప్రజలు ఫిర్యాదులు చేసిన ఏనాడు చర్యలు తీసుకున్న పాపాన పోలేదు కాదు కదా విచారణ కూడా జరిపించని కమిషనర్
- దేవాదాయ ధర్మాదాయ శాఖలో అధికారుల అవినీతిపై రేవంత్ ప్రభుత్వం స్పందించాలి, విచారణ చేపట్టాలి
  అఖిల భారత హిందూ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు నాగిళ్ల శ్రీనివాస్
- దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్ను వెంటనే తొలగించి అతనిపై కేసు నమోదు చేయాలని డిమాండ్

**(అర్ కె -ప్రశ్న న్యూస్ బ్యూరో)**


దేవాదాయ-ధర్మాదాయ శాఖ కమిషనర్ వి.అనిల్ కుమార్



దేవాదాయ శాఖలో దేవునికే శతగోపురం పెట్టే అధికారులను గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం పెంచి పోషించింది రిటర్మెంట్ తర్వాత కూడా వాళ్ల ఉద్యోగాలను అదే పోస్టులో కొనసాగిస్తూ అవినీతి అక్రమాలు బయటపడకుండా కేసీఆర్ ప్రభుత్వం చాలా జాగ్రత్త పడిందన్న ఆరోపణలు ఉన్నాయి దేవాదాయ కమిషనర్ గా ఉన్న అనిల్ కుమార్ ను తక్షణమే తొలగించాలని అఖిల భారత హిందూ మహాసభ తెలంగాణ అధ్యక్షుడు నాగేల్లి శ్రీనివాస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. ఈ సందర్భంగా ప్రజా దర్బార్ కార్యక్రమంలో దేవాదాయ శాఖలో ఉన్న అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలని రిటర్మెంట్ తర్వాత కూడా వాళ్లను కొనసాగించడం వెనక భారీ కుట్రలు దాగి ఉన్నాయని ఆరోపించారు. దేవాదాయ శాఖలో ఫైళ్ల మాయం వెనుక కమిషనర్ హస్తం ఉందని దేవాదాయ శాఖకు సంబంధించిన లక్షల కోట్ల విలువచేసే భూములు ఉన్నాయని వాటిని దిగమింగడానికే ఫైలు మాయం చేసాయన్న ఆరోపణలు ఉన్నాయి. దేవాదాయ శాఖలో కీలక ప్రజలలో ఉన్న కొంతమంది అధికారులు ఈ ఫైలను మాయం చేసినట్లు దానితో ఆ భూములను కబ్జా చేసినట్లు తెలుస్తోంది. దేవాదాయ శాఖకు చెందిన లక్షల కోట్ల విలువ చేసే భూములు సంబంధించిన ఫైళ్లు మాయం జరిగిన ఇప్పటివరకు దేవాదాయ శాఖ కమిషనర్ పోలీసులకు ఫిర్యాదు చేయకపోవడం చూస్తుంటే ప్రత్యక్షంగా కొంతమంది రాజకీయ నాయకులు మాజీ మంత్రులు ఈ భాగవతంలో ఉన్నట్లు తెలుస్తోంది. దీనిపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిస్థాయిలో సిబిఐ లేదా సిఐడి విచారణ చేపిస్తే దేవాదాయ శాఖకు సంబంధించిన లక్షల కోట్ల భూములు వెలుగులోకి వస్తాయని అందులో అధికారులకు, ప్రజా ప్రతినిధుల కీలకపాత్ర ఉందని అఖిల భారత హిందూ మహాసభ ఆరోపిస్తోంది. ఎండోమెంట్ నియమ నిబంధనలకు విరుద్ధంగా కేసీఆర్ ప్రభుత్వం అనేక అవినీతి అక్రమాలకు పాల్పడ్డదని అందులో భాగంగా ఎండోమెంట్ చట్టం 30 1987 సెక్షన్ 4 కింద రిటైర్డ్ అయిన అధికారులను ఉద్యోగంలో కొనసాగించకూడదన్న నిబంధన కూడా కేసీఆర్ ప్రభుత్వం లెక్కచేయకుండా రిటర్మెంట్ అయిన అనిల్ కుమార్ ను అదే పోస్టులో రెండు సార్లు కొనసాగించడం వెనక భారీ అవినీతి అక్రమాలే కారణమన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎండోమెంట్ చట్టంలో ఏదైనా రిటైర్డ్ ఆఫీసర్ లేదా రిటైర్డ్ వ్యక్తిని నియమించడానికి ఎటువంటి నిబంధన లేదు, ఎందుకంటే ఇది ఎండోమెంట్స్ చట్టానికి విరుద్ధం. రెండవ విషయం ఏమిటంటే, ఈ క్రింది కారణాల వల్ల అతను చెప్పిన పోస్టుకు సమర్థుడు కాదు. ఇప్పటికే ఎండోమెంట్స్ ట్రిబ్యునల్స్ వందలాది కేసుల్లో ఎండోమెంట్స్ భూములకు ఎవిక్షన్ ఆర్డర్లు ఇచ్చాయి, కానీ కమిషనర్ వాటిని అమలు చేయలేదన్నారు. అతను అక్రమంగా, అనధికారిక కబ్జాదారులకు, భూ కబ్జాదారులకు చట్టవిరుద్ధంగా సహాయం చేశారని ఆరోపించారు. వేలకొద్దీ దేవాలయాల రిజిస్ట్రేషన్ ఫైళ్లు, కీలకమైన ఔకాఫ్ రిజిస్టర్‌లు దేవాదాయ శాఖల నుండి కమిషనర్ కస్టడీ నుండి తప్పించాలని ఆరోపించారు. పరిపాలనలో లోపం, నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం ఉంది, దీని ద్వారా వేల కోట్ల రూపాయల విలువైన ఆస్తుల నష్టం జరిగిందన్నారు. భూ కబ్జాదారుల చేతుల్లో డిపార్ట్‌మెంట్ అధికారులపై అనేక ఆరోపణల కేసుల్లో, అతను చర్య తీసుకోవడానికి బదులుగా వారికి పూర్తిగా సహకరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కమిషనర్ అధికారుల నిర్లక్ష్యంతో వందలకొద్దీ ఆలయాల కేసులు ఎండోమెంట్స్ ట్రిబ్యునల్‌లో , హైకోర్టులో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్నాయి. దేవాదాయ శాఖ భూములను రక్షించడంలో కమిషనర్ పూర్తిగా విఫలం చెందారని వాటి రక్షణ కోసం ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. లక్షల కోట్ల రూపాయల దేవాలయాల భూములను భూకబ్జాదారులు ఆక్రమిస్తున్నారని తెలిసి కూడా చర్యలు తీసుకోకపోవడం వాళ్లకు అనుగుణంగా ఫైల్ మాయం చేయడం, కావాలని కేసులు ఓడిపోవడం, ఆలయ లీజు ఆస్తుల కేసులలో లీజుదారులు తమ ఆస్తులను మూడవ పక్షాలకు సబ్ లీజుకు ఇస్తే కూడా కమిషనర్ కు ఫిర్యాదు చేసిన తర్వాత కూడా బాధ్యతాయుతమైన పదవిలో ఉండి కమిషనర్ ఎటువంటి చర్యలు తీసుకోదు. ఫిర్యాదులపై కనీసం విచారణ కోసం కూడా ఆర్డర్ జారీ చేయలేదు అంటే దేవాదాయ శాఖ కమిషనర్ ఎంత భారీ మొత్తంలో అవినీతి అక్రమాలకు పాల్పడ్డాడు అని వారు ఆరోపించారు. అక్రమంగా నియమితులైన అధికారులకు, పదోన్నతులు పొందేందుకు అక్రమ పద్ధతులను పొందిన అధికారులకు, బంగారం, డబ్బు కుంభకోణాలకు పాల్పడిన ఈవో లపై ఎలాంటి చర్యలు తీసుకోక పోగా వారికి కమిషనర్ సహకరించాలన్న ఆరోపణలు ఉన్నాయి. ఎండోమెంట్ కమిషనర్ వల్ల ప్రభుత్వ ప్రతిష్ట దేవాదాయ శాఖ ప్రతిష్ట పాడుచేస్తున్నందున ఆయన వల్ల దేవాదాయ శాఖకు నయా పైసా ఉపయోగం లేదని దేవాదాయ శాఖకు కోట్ల నష్టం వాటిల్లిందని ఆరోపించారు. వందల కొద్దీ ఎండోమెంట్స్ ఆస్తులు సబ్-అద్దెదారుల చేతుల్లో ఉన్నాయని అసలు అద్దెదారులు భారీగా సబ్ లీజుకు ఇస్తున్న కమిషనర్ పర్యవేక్షణ లేకపోవడంతో ఆలయ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని ఆరోపించారు. రాష్ట్ర విజిలెన్స్ నివేదిక ఉన్నప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పందించి దేవాదాయ ధర్మాదాయ కమిషనర్ అనిల్ కుమార్ ను వెంటనే తొలగించి ఫైల్ మాయం వెనుక ఇతని హస్తం ఉన్నందున ఇతనిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అఖిల భారత హిందూ మహాసభ సభ్యులు కోరుతున్నారు.

## పంజాగుట్ట ఇన్‌స్పెక్టర్
# దుర్గారావు సస్పెన్షన్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** పంజాగుట్ట ఇన్‌స్పెక్టర్ దుర్గారావును వెస్ట్ జోన్ డీసీపీ మంగళవారం సస్పెండ్ చేశారు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే షకీల్ తనయుడు సోహెల్ రాష్ డ్రైవింగ్ కేసులో నిర్లక్ష్యంగా వ్యవహరించారని దుర్గారావుపై అభియోగాలు ఉన్నాయి. బేగంపేటలోని ప్రజా భవన్ వద్ద అత్యంత వేగంతో కారు నడుపుతూ అక్కడి వారిని షకీల్ తనయుడు సోహెల్ ఢీకొట్టారని ఆరోపణలు వచ్చాయి. అయితే డ్రైవింగ్ సీటులో ఉన్న సోహెల్‌కు బదులు డ్రైవర్ పేరును కేసులో చేర్చడంతోపాటు డ్రైవర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసు విచారణలో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు ఇన్‌స్పెక్టర్ దుర్గారావును సస్పెండ్ చేశారు. ఇప్పటికే దుర్గారావు వ్యవహారంపై వెస్ట్ జోన్ డీసీపీ పూర్తిస్థాయిలో విచారణ జరిపినట్లు తెలుస్తోంది. కాగా, బీపీ డౌన్ కావడంతో ఇప్పటికే దుర్గారావు ఆసుపత్రిలో చేరారు.

## భారత వాణిజ్య నౌకలపై
# దాడిని ఉపేక్షించం



**ముంబయి (ప్రశ్న న్యూస్) :** భారత్‌కు వస్తోన్న వాణిజ్య నౌకలపై ఇటీవల జరిగిన దాడులను కేంద్రం తీవ్రంగా పరిగణించినట్లు రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. నౌకలపై వరుస దాడుల నేపథ్యంలో సముద్ర జలాల్లో గస్తీని ముమ్మరం చేసినట్లు వెల్లడించారు. ఈ దాడులకు పాల్పడిన వారు సముద్రంలో ఎక్కడ దాక్కున్నా.. వేటాడి, పట్టుకుంటామని స్పష్టం చేశారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన యుద్ధనౌక 'ఐఎన్ఎస్ ఇంఫాల్ ను ముంబయి వేదికగా నౌకాదళంలో ప్రవేశపెట్టిన సందర్భంగా మంత్రి ఈమేరకు మాట్లాడారు. భారత్‌కు వస్తున్న వాణిజ్య నౌకలపై వరుస డ్రోన్ దాడులు జరుగుతుండటంపై రాజ్‌నాథ్ సింగ్ సీరియస్ అయ్యారు. దాడులకు పాల్పడిన వారిని సముద్రంలో దాక్కునా వేటాడి మరీ పట్టుకుంటామని, నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాణిజ్య నౌకలు ఎంవీ కెమ్ ఫ్లూటో , ఎంవీ సాయి బాబా లపై ఇటీవల జరిగిన దాడులను భారత ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందని చెప్పారు. సముద్ర జలాల్లో గస్తీని ముమ్మరం చేసినట్టు తెలిపారు. ఈ నెల 23న గుజరాత్ తీరంలోని అరేబియా సముద్రంలో ప్రయాణిస్తున్న వాణిజ్య నౌక 'ఎంపీ కెమ్ ఫ్లూటో'పై డ్రోన్ దాడి జరగడం సంచలనమైంది. 21 మంది భారత నౌకా సిబ్బందితో ఉన్న ఈ నౌక పోర్‌బందర్‌కు 217 నాటికల్ మైల్స్ దూరంలో ఆగిపోవడంతో భారత నౌకాదళం వెంటనే సహాయక కార్యక్రమాలు చేపట్టింది. ఐసీజీఎస్ విక్రమ్ రక్షణలో ఆ నౌకను ముంబై పోర్టుకు చేరింది. ఈ దాడి ఇరాక్ భూభాగం నుంచి జరిగిందని అమెరికా రక్షణ శాఖకు చెందిన పెంటగాన్ సంచలన ప్రకటన చేయగా, దీనిని ఇరాక్ ఖండించిది. దీనికి ముందు ఎంవీ సాయిబాబా వాణిజ్య నౌకపై కూడా దాడి జరిగింది. కాగా, మర్చెంట్ షిప్‌లపై కౌంటర్ పైరసీ, డ్రోన్ దాడులను తిప్పికొట్టేందుకు నాలుగు డిస్ట్రాయర్లను మోహరించినట్టు నేవీ చీఫ్ అడ్మిరల్ ఆర్.రవికుమార్ తెలిపారు. గుజరాత్ తీరానికి సమీపంలో అరేబియా సముద్రంలో ప్రయాణిస్తోన్న వాణిజ్య నౌక 'ఎంవీ కెమ్ ఫ్లూటో'పై డిసెంబర్ 23న డ్రోన్ దాడి జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై సమాచారం అందుకున్న భారత నౌకాదళం వెంటనే రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టింది. 'ఐసీజీఎస్ విక్రమ్' రక్షణలో ఆ వాణిజ్య నౌక ముంబయి పోర్టు ప్రాంతానికి చేరుకుంది. ఈ దాడి ఇరాన్ భూభాగంపై నుంచే జరిగిందని అమెరికా రక్షణశాఖకు చెందిన పెంటగాన్ వెల్లడించింది. అయితే, అమెరికా ఆరోపణను ఇరాన్ ఖండించింది. అంతకుముందు 'ఎంవీ సాయిబాబా'పైనా దాడి జరిగింది. ఈ పరిణామాల నడుమ భారత హెచ్చరికలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

## అక్రమ నిర్మాణాలపై
# టిపిఓ ప్రభావతి చర్యలు శూన్యం

- కుత్బుల్లాపూర్ సర్కిల్‌లో యధేచ్ఛగా అక్రమ నిర్మాణాలు
- ఫిర్యాదులు అందినా పట్టించుకోవడం కష్టం
- నోటీసుల పేరుతో కాలయాపన-నిర్మాణదారులకు పూర్తి సహాయ సహకారాలు..?
- అందినకాడికి దండుకోవాలన్న యోచనలో టౌన్‌ప్లానింగ్ విభాగం
- జిహెచ్ఎంసి అవినీతి అక్రమాలపై విజిలెన్స్ విభాగం పూర్తిగా విఫలం





**కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్)** జిహెచ్ఎంసి పార్టీలో అవినీతి అకమాలకు కొదవ లేకుండా పోయింది. టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతి సొమ్ము అంతా ఇంత కాదు. ఒక్కో అధికారికి కోట్ల అవినీతి సొమ్ము ఉందంటే అతిశయోక్తి కాదు. కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని సుభాష్ నగర్ డివిజన్ బహుళ అంతస్తుల భవన నిర్మాణాలకు, అనధికారిక షెడ్‌లకు నిలయంగా మారింది. అక్రమ నిర్మాణదారులు మున్సిపల్ నిబంధనలు తుంగలో తొక్కి ఎలాంటి పర్మిషన్లు లేకుండా నిర్మాణాలు చేపడుతుంటే అడ్డుకోవాల్సిన టౌన్‌ప్లానింగ్ అధికారిణి ప్రభావతి, క్షేత్రస్థాయి సిబ్బందితో కలిసి అంతర్గత ఒప్పందాలతో సదరు నిర్మాణదారుల నుండి కావాల్సినంత ముడుపులు అందుకుంటూ వారికి పరోక్ష సహాయ సహకారాలు అందిస్తూ నిర్మాణాలకు రక్షణగా నిలుస్తున్నారని స్థానికులు పెద్ద ఎత్తున ఆరోపిస్తున్నారు. తాజాగా జీడిమెట్ల బస్‌డిపో సమీపంలో అదేవిధంగా సూరారం కాలనీతో పాటు పలు ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలు యధేచ్ఛగా కొనసాగుతున్నాయని, ఇలాంటి నిర్మాణాలపై పలువురు ఎన్ని సార్లు ఫిర్యాదులు చేసినా నోటీసులు ఇచ్చాం, చర్యలు తీసుకుంటామంటూ కాలయాపన చేస్తూ నిర్మాణదారుల నుండి భారీగా ముడుపులు చేజిక్కించుకుంటున్నారే తప్ప ఎలాంటి కూల్చివేత చర్యలు చేపట్టడం లేదనే విమర్శలు ఉన్నాయి. ప్రభుత్వ ఆదాయాన్ని కాపాడాల్సిన ప్రభుత్వ అధికారులే ఈ విధంగా అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తూ తమ జేబులు నింపుకోవడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. టౌన్‌ప్లానింగ్ అధికారులు ముడుపులకు తలొగ్గడంతో తాము ఆడిందే ఆటగా అక్రమ నిర్మాణదారులు రెచ్చిపోతున్నారు. తమకు కావాల్సినంత కాసులు అందితే చాలు సదరు అక్రమ నిర్మాణాలపై టీపీఓ ప్రభావతి ఈగ కూడా వాలనివ్వదంటూ చర్చలు స్థానికుల నుండి వ్యక్తమవుతున్నాయి. ఇలాంటి భారీ అంతస్తుల భవనాలు, షెడ్‌లతో నిర్మాణాలతో భవిష్యత్‌లో ఏదైనా ప్రమాదాలు సంభవిస్తే కాపాడే దిక్కెవరని, ప్రజల ప్రాణాలకు దిక్కెవరని టౌన్‌ప్లానింగ్ అధికారులను ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా కుత్బుల్లాపూర్ సర్కిల్ టౌన్‌ప్లానింగ్ అధికారిణి ప్రభావతి, సిబ్బంది అక్రమ నిర్మాణాలపై చట్టపరమైన చర్యలు తీసుకొని ప్రభుత్వ ఆదాయాన్ని కాపాడాలని స్థానికులు కోరుతున్నారు. లేనట్లైతే జోనల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తామని స్థానికులు పేర్కొంటున్నారు.

## ముచ్చటగా మూడోసారి
# శ్రీకాళహస్తి అసెంబ్లీ బరిలో బియ్యపు

- ఇప్పటికే వైసీపీ అభ్యర్థిగా రెండు సార్లు పోటీ
- ప్రస్తుతం సిట్టింగ్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్న మధుసూధన్ రెడ్డి





**శ్రీ కాళహస్తి ( ప్రశ్న న్యూస్ )** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతోంది. ఈ మేరకు రాష్ట్రంలో మరోసారి అధికారాన్ని నిలబెట్టుకునేందుకు అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇప్పటినుంచే కృషి చేస్తోంది. ఈ క్రమంలోనే పార్టీ శ్రేణులు , క్యాడర్ ను సమాయత్తం చేస్తోంది. ఇందులో భాగంగానే ఈసారి గెలుపు గుర్రాలకే టిక్కెట్లు కేటాయించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా తిరుపతి జిల్లాలో బలమైన నాయకుడు , కాళహస్తి ఎమ్మెల్యేగా కొనసాగుతున్న బియ్యపు మధుసూధన్ రెడ్డికే మరోసారి టికెట్ ఇచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. మరోసారి గెలిచి రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం ఏర్పడటంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, ఏపి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి చేదోడు వాదోడుగా, బలమైన మద్దదుదారుడిగా బియ్యపు నిలవనున్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలు , అభివృద్ధి స్కీములు పేదలకు అందించడంలో నియోజకవర్గంలో బియ్యపు మధుసూధన్ రెడ్డి తన వంతుగా కృషి చేసి ప్రజాభిమానం సంపాదించారు. దీంతో ఇక ముచ్చటగా మూడోసారి శ్రీ కాళహస్తి ఎమ్మెల్యేగా మరోసారి టికెట్ దక్కించుకుని అటు తెలుగుదేశం , బీజీపీ , జనసేన పార్టీలను ఉమ్మడి చిత్తూరు జిల్లాలో కట్టడి చేయగల సమర్థుడుగా బియ్యపు పేరుగాంచారు. ఈ మేరకు పార్టీ అధినేత జగన్, గెలిచే అభ్యర్థులకే టిక్కెట్లు కేటాయించనున్నట్లు సమాచారం.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588